అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
గురువారం 18 మే 2022

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	43.8	25.2
సూర్యాపేట	44.5	37.5
యాదాద్రిభువనగిరి	44.4	31.7

మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభం



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహేంద్ర ట్రాక్టర్ షోరూంను బుధవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మహేంద్ర షోరూం యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత,. మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ డీలర్ చెరుకూరి ప్రభాకర్‌రావు, మహీంద్రా అండ్ మహీంద్రా తెలంగాణ స్టేట్ ఇన్‌చార్జి అరవింద్,జీఎం సురేష్, తిరుమలగిరి బ్రాంచి మేనేజర్ వెంకన్న పాల్గొన్నారు.



రెచ్చిపోతున్న ఇసుకాసురులు
గోరంత అనుమతులు, కొండంత తరలింపు
ట్రాక్టర్ లోడ్ రూ.11 వేలు, టిప్పర్ లోడ్ 35వేలు
మామూళ్ల మత్తులో అధికారులు

తోడేస్తున్నారు..

జిల్లాలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలను కొనసాగిస్తున్నారు. అనుమతులకు మించి అడ్డగోలుగా ఇసుకను తవ్వేస్తున్నారు. ట్రాక్టర్లు, టిప్పర్లలో పరిమితికి మించి ఇసుకను తరలించి పెద్ద ఎత్తున నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి పట్టణాలకు ఇసుకను తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక మాఫియా తమ అక్రమ దందాతో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నా%% కాలువలు, చెరువులను నిర్జీవం చేస్తున్నా అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక తవ్వకాలు మొదలు.. అమ్మకాల దాకా ప్రతి దశలో ముడుపులు అందడంతోనే యంత్రాంగం మౌనంగా ఉంటోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో ట్రాక్టర్ లోడ్ ఇసుకకు రూ7-11వేల దాకా, టిప్పర్ లోడ్‌కు రూ.30-35వేల దాకా తీసుకుంటూ కోట్లు కూడబెట్టుకుంటున్నారు.

నవతెలంగాణ -నల్లగొండ

జిల్లాలోని కనగల్, నర్సింగ్ బట్ల వాగుల్లో ఇసుక దందా కొనసాగిస్తున్నారు. ఇక్కడ ఇసుకను 12 క్యూబిక్ మీటర్ల అనుమతి పొంది లారీల్లో 18 నుంచి 20 క్యూబిక్ మీటర్ల వరకు నింపి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సాగునీటి ప్రాజెక్టులకు కావాల్సిన ఇసుకను కనగల్, నర్సింగ్ బట్ల వాగు నుంచి తరలిస్తున్నారు. ఈ బల్క్ ఆర్డర్‌లోనే అసలు మాయ ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదాహరణకు ఓ కాంట్రాక్టర్ రోజుకు 200 లారీల బల్క్ ఆర్డర్ ఒకేసారి తీసుకుని వే బిల్లు పొందుతారు. వాటిలో ఏ ఒక్క లారీకి నెంబరు ఉండదు. ఈ లారీలు వరంగల్, హైదరాబాద్ వెళ్లుతున్నట్లు తెలిసింది.

10 ఫీట్ల దాకా

జిల్లాలో ఇసుక తవ్వకాలను ఇష్టం వచ్చినట్లు కొనసాగిస్తున్నారు. నల్లగొండ మండలంలోని నర్సింగ్ బట్ల, శని గూడెం, కూతురు గూడెం, గ్రామాల సమీపంలో ఇసుకను నిల్వ చేస్తున్నారు. రోజూ వందలాది లారీల ఇసుక హైదరాబాద్, వరంగల్, కు రాత్రి వేళలో అక్రమ రవాణా జరుగుతోంది. ఎక్స్‌కావేటర్‌తో ఆరు నుంచి 10 ఫీట్ల లోతు వరకూ తవ్వేస్తున్నారు.

పైన ఇటుకలు.. లోపల ఇసుక

మండలంలోని నర్సింగ్ బట్ల వాగు సమీపంలో భారీగా నిల్వలు ఏర్పాటు చేసుకొని కొంత మంది లారీల్లో హైదరాబాద్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రధానంగా కనగల్, ఎడవెల్లి, నర్సింగ్ బట్ల వాగుల నుంచి ఇసుకను యథేచ్ఛగా పట్టపగలే తరలిస్తున్నారు. ఎవరూ గుర్తు పట్టకుండా ఉండేందుకు లారీల్లో పైన ఇటుకలు పెట్టి లోపల ఇసుక నింపుకొని తరలిస్తున్నారు.

అక్రమంగా తరలిస్తున్నారు. కనగల్ మండలం లోని బోయినపల్లి, ఎడవల్లి , కనగల్ వాగు , నల్లగొండ మండలంలోని నర్సింగ్ బట్ల , శనిగూడెం వాగుల నుండి పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా అవుతోంది. ఈ రెండు మండలాల నుంచి ప్రతిరోజు 100 ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పేరిట దర్జాగా లారీలకు స్టిక్కర్లను అతికించి ఇసుకను తరలిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని అడ్డుకున్న అధికారులను జిల్లాలోని ఇద్దరు నేతలు బెదిరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక ట్రిప్పునకు అనుమతి తీసుకొని, డీడీలు చెల్లించి రెండు ట్రిప్పులు రవాణా చేస్తున్నారు. జిల్లాలో సాండ్ ట్యాక్సీ పాలసీ ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి ఇంటి వద్దకే రవాణా చేస్తున్నారు. ఈ విధానం మూడేళ్లగా విజయవంతంగా అమలవుతోంది. అయితే రాత్రి వేళల్లో ఈ మండలాల నుంచి హైదరాబాద్‌కు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు.

నెంబరులేని లారీలు.. బల్క్ మాయ

పోలీస్ పికెట్‌తోనే అడ్డుకట్ట
కందుల సైదులు సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కనగల్



వాగుల వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేస్తేనే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చు. రాజకీయ లబ్ధికోసం అన్ని పార్టీలు ఇసుక రవాణా విషయంలో చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. గతంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధులు నిర్వహించే సమయంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టారు. ప్రస్తుతం వీపీవో ఉన్నా నామమాత్రమే కావడం పికెట్ లేకపోవడంతో ఇసుక మాఫియా ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తున్నారు.


ఇసుక తరలిస్తే కేసు నమోదు చేస్తాం
కంచర్ల భాస్కర్ రెడ్డి ఎస్పై రూరల్ నల్గొండ



ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమో దు చేస్తాం. గడిచిన 9 నెలలో 8 ట్రాక్టర్లు, ఒక లారీ ఇసుక అక్రమ రవాణా కేసులు నమోదు చేశాం. అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వారిని ఉపేక్షించం. అవసరమైతే గతంలో మాదిరిగా వాగు వద్ద పికెట్‌ను ఏర్పాటు చేస్తాం.

నిప్పుల కుంపటి

- మండతున్న భూమి
- 45 డిగ్రీలుదాటిన ఎండ
- వడగాల్పులుతో ఉక్కిరిబిక్కిరి
- వారం చివరకు ఇదే దుస్థితి



నవతెలంగాణ-మఠంపల్లి

రెండేండ్ల కింద చవిచూసిన ఎండలు ఈఏడు ఇంకా విపరీతంగా మండిపోతున్నాయి. భూమి నిప్పు కుంపటిలాగా మండుతుంది.ఈనెల రెండోవారంలోకి అడుగుపెట్టగానే వేడిమీ 45 డిగ్రీలు దాటిందంటే ఎండల తీవ్రత అర్థమవుతుంది. మండుతున్న ఎండలకు పైన ఆకాశం కింద భూమి భగభగ మండిపోతుంది. ఈవారం చివరి వరకు ఇదే పరిస్థితిఅని అధికారులు అంటున్నారు. ఉదయం 8 దాటితే నుండి ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే భయపడు తున్నారు. ఒకపక్క పెళ్లిళ్ల సీజన్ మరోపక్క ఎండలతో ప్రజల సతమత మవుతున్నారు.

సూర్యాపేట జిల్లాలో ఎండ తీవ్రత 46 వరకు ఉంటుందని అంటున్నారు. జిల్లాలో ఉత్తర భాగంలో మెట్ట ప్రాంతం,దక్షిణ భాగంలో కృష్ణా పరివాహక ప్రాంతంలోని దామరచర్ల,పాలకీడు, మఠంపల్లి,మేళ్లచెరువు,చింతలపాలెం మండలాల్లో సున్నపురాయి నిల్వలు అధికంగా ఉండటమే అధిక వేడిమికి కారణమని తెలుస్తుంది. వడగాల్పులు వీయడంతో ద్విచక్ర వాహనాల మీద ప్రయాణం చేయలేక హడలి పోతున్నారు. వడగాల్పులకు ముఖం మంటపుట్టుతోందని శరీరం కాలిపోయి ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. తీవ్రఎండలకు, వడగాలులకు తోడు పంట పొలాలలోని కొయ్య కాళ్లకు నిప్పు పెట్టడంతో గ్రామాల్లోకి వేడిమి, బూడిద వస్తోంది. ఈనెల16న గడేపల్లి మండలంలోని అప్పన్న పేటలో ఒక రైతు తన వ్యవసాయ పొలం పక్కన కొయ్య కాళ్లకు నిప్పు పెడితే తన పొలంలోని మోటార్ పైపులు కాలుతాయని భయంతో ఆర్పేందుకు ప్రయత్నించగా, విపరీతమైన వడగాల్పు రావడంతో మంటల్లో చిక్కుకొని మృతి చెందిన సంఘటన జరిగింది. ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. వైద్యాధికారులు ప్రజలు తప్పని పరిస్థితుల్లో బయటకు వెళ్ళవలసి వస్తే జాగ్రత్తలతో వెళ్లాలని తమవెంట మంచినీరు ఉంచుకోవాలని, పిల్లలను, వృద్ధులను బయటకు తీసుకువెళ్ల పోవడమే మంచిదని సూచిస్తున్నారు.

ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



మండలంలోని అనాజిపురం గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రదేశాన్ని, అక్కడ జరుగుతున్న పనులను యాదాద్రి భువనగిరి జిల్లా అద్దెనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో నర్సరీ పనులు, నీటి సంరక్షణ చర్యలను సర్పంచ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం, ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డి.సంపత్ కుమార్, ఉపాధి హామీ ఏపీఓ బాలస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణికి వీడ్కోలు



నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఉద్యోగొన్నతిపై వెళ్తున్న జిల్లా సంక్షేమ అధికారిణి కెవి.కృష్ణవేణికి బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడారు. కృష్ణవేణి ని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ , జిల్లా అధికారులు, సీనియర్ సిటిజెన్ సభ్యులు, సి. డి. పి లు, ఐసిపిఎస్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు, సిడబ్ల్యుసి చైర్మెన్‌బండారు జయశ్రీ, సిబ్బంది, సఖి నిర్వాహకురాలు ప్రమీల పాల్గొన్నారు.

మహిళా హక్కులను హరిస్తున్న బీజేపీ ప్రభుత్వం

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-నల్లగొండ

సంవత్సరాలుగా పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను బీజేపీ ప్రభుత్వం హరించి వేస్తున్నదని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి విమర్శించారు. ఐద్వా ఆధ్వర్యంలో 17, 18 తేదీలలో జరుగుతున్న జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను బుధవారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవనంలో ఆమె ప్రారంభించారు. క్లాసులకు పోలబోయిన వరలక్ష్మి ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో పాఠ్యాంశాలలో మహిళల ప్రాథమిక బాధ్యత కుటుంబం అని పొందుపరిచారు. మహిళలు విద్యలో, క్రీడలలో, రాజకీయాలలో, శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుకు వెళ్తూ విజయాలు సాధిస్తున్నప్పటికీ మహిళలు తినే తిండిపైన , కట్టుకునే బట్టపైన, మహిళలు ఏం తిండి తినాలి...ఏం బట్ట కట్టాలి అనే విధంగా శాసిస్తున్నరని, మహిళలపై, పిల్లలపై లైంగిక వేధింపులు జరుగుతున్న బీజేపీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. మహిళా రెజ్లర్లలపై బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ లైంగికంగా వేధింపులకు గురిచేసినా ఎందుకు అరెస్టు చేయలేదు అని ప్రశ్నించారు. మహిళల అభివృద్ధి తమ లక్ష్యం అని చెప్తున్నా బీజేపీ ప్రభుత్వం మల్ల యోధులు బంగారు పతకాలు తెచ్చిన దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిన వారిపై లైంగిక వేధింపులు జరిగితే ప్రధాని మోడీ నోరు మెదపకపోవడం విచారకరమని, సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో దర్యాప్తు నిర్వహించాలన్నారు. నిర్దిష్ట సమయంలో విచారణ పూర్తి చేయాలన్నారు. దేశ మల్ల యోధులకు భద్రత కల్పించాలని ఐద్వా డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువులు ధరలు గ్యాస్ ధరలు విపరీతంగా పెంచినారని పప్పు బియ్యం, గోధుమలు, పండ్లు,కూరగాయలు సమస్త వస్తువుల ధరలు పెంచడం వల్ల సరి అయిన తిండి తినలేక రక్తహీనరక్తహీన తో పిల్లలు బరువు తక్కువగా పుట్టటం జరుగుతుందని తెలిపారు. ఓ పక్క నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోయిందన్నారు. 146 దేశాలకు 135 వ స్థానంలో ఉన్నదని దీనిని బట్టి స్త్రీకి ఏమి ప్రాధాన్యత ఉందో తెలుస్తుంది అన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు ఇల్లు లేని వాళ్ళ ఎన్నో సమస్యలు ఎదుర్కోవలసి వస్తున్నదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని, ప్రభుత్వం వాగ్దానం చేసిన స్థలం ఉన్న వారికి మూడు లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలన్నారు. ముఖ్యంగా మహిళలు ఎన్నో సమస్య లు ఎదుర్కోవలసి వస్తున్నది కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇండ్లు కట్టించి ఇవ్వాలి కుటీర పరిశ్రమలు స్థాపించి పని కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో మహిళల సమస్యలపై ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శులు భూతం అరుణకుమారి, చనబోయిన నాగమణి, కారంపూడి ధనమ్మ, జిల్లా కమిటీ సభ్యుల సుల్తానా, సాబేర, శశికళ, ఊర్మిళ, ఇందిర, క్రాంతి, మంజుల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





ధాన్యం కొనుగోలులో అవకతవకలు సరి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

ధాన్యం కొనుగోలులో జరిగే అవకతవకలను సరిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని నర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ మండల, పట్టణ కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి కోతలు ప్రారంభించి నెల రోజులు గడుస్తున్న వారు పండించిన పంటను కొనుగోలు చేయడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. ఐకెపి కేంద్రాలలో పెద్ద ఎత్తున ధాన్యం నిలువలు పేర్కొపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యంలో తేమశాతం అధికంగా ఉందన్న సాకుతో క్వింటాలుకు నాలుగైదు కిలోలు తగ్గించి తక్ పట్టి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు చెల్లించాల్సిన డబ్బులు 10 శాతం కోత పెడుతున్నారన్నారు. ప్రతి మార్కెట్‌లో క్వాలిటీ ఇన్స్‌పెక్టర్‌ను నియమించి ధాన్యం నాణ్యత ప్రమాణాలను గుర్తించాలన్నారు. రైతుకు జరుగుతున్న నష్టాలను అరికట్టేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిత్యవసరదలను విపరీతంగా పెంచి ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతుందన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పద్ధతుల్లో ప్రభుత్వ రంగ సంస్థలను చౌక ధరలకు కట్టబెట్టడం దుర్మార్గ చర్యగా పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు 100కు రెండు వందల శాతం పెరగడం వల్ల రవాణా చార్జీలు, విద్యా, వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగి సామాన్య మానవుని బ్రతుకులు దుర్భరంగా మారాయని విచారం వ్యక్తం చేశారు. మతోన్మాద రాజకీయాలను పెంచి పోషించిన మోడీ బిజెపి పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజలు కర్ణాటక రాష్ట్రంలో బీజేపీని ఓడించారని తెలియజేశారు. మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి రాచకొండ వెంకన్న, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, యరకలి అంజయ్య, పుట్ట సత్తయ్య బై రోజు ఇందిరా, చెన్నబోయిన నాగమణి పన్నాల శశికళ పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షునిగా ఎమ్మెల్యే గాదరి ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

జిల్లాలో బాస్కెట్‌బాల్ క్రీడాభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.బుధవారం ఆయన తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ఈనెల 25, 26, 27వ తేదీల్లో సూర్యాపేటలో రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాపోటీలు 20న క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని చెప్పారు.తన ఎన్నికకు సహకరించిన మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.బాస్కెట్‌బాల్ క్రీడను జిల్లాలో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.ఈనెల 20న క్రీడాకారుల ఎంపిక చేయనున్నట్లు, ,ఈనెల 25 నుంచి 27 వరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి యూత్ చాంపియన్‌షిప్ బాస్కెట్‌బాల్ క్రీడాపోటీలను విజయవంతం చేయాలని కోరారు.అండర్-16 విభాగంలో జరిగే ఈ పోటీలకు బాలబాలికలతో సహా మొత్తం 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌ను పలువురు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఫారూఖ్, మండలఅధ్యక్షుడు మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, నాగారం మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య , వాలిబాల్ క్రీడాకారుడు సాయి,కె.శోభన్‌బాబు, కందుకూరి లక్ష్మయ్య ప్రవీణ్, సందీప్ నేత, ఎర్రగణేష్, నరోత్తంరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేస్లిప్‌ల ఆధారంగా వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-మునగాల

ఉపాధిహామీ చట్టం కింద క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీలకు పేసిప్స్ ఆధారంగా వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని ముకుందాపురంలో కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి మాట్లాడారు.పే షిప్ ఆధా రంగా వేతనాలు పంపిణీ చేస్తే అవినీతికి అవకాశం ఉండదని తెలిపారు.ఏ పనికి ఎంత డబ్బు వస్తుందో పేస్లిప్ ద్వారా కూలీలకు అర్థమవుతుందన్నారు. పనులు చేసి నెలలు గడుస్తున్నా వేతనాలు సకాలంలో అందించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.గతంలో పారలు, గడ్డపార,సమ్మర్‌అలవెన్స్, మంచినీళ్ల బిల్లులు ఇచ్చేవారని ప్రస్తుతం సౌకర్యాలన్ని రద్దు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపర్చాలని ప్రయత్నిస్తుందన్నారు. చట్టం రక్షణ కోసం కూలీలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోంపంగు జానయ్య, వ్యవసాయకార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు సరికొండ నాగరాజు, తమలపాకుల రాములు, మల్లయ్య, ఉపాధిహామీ మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ- భువనగిరి రూరల్

జిల్లాలో ఈనెల 19న, 21, 22వ తేదీలలో స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే డ్రగ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంప్యూటర్ టెస్ట్ రిక్రూట్‌మెంట్ టెస్టు పరీక్ష నిర్వహణపై కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష ఈనెల 19, 21, 22 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు, మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వాహణ సమయంలో విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ఉదయం సాయంత్రం ప్రత్యేక బస్సులు పరీక్ష రాసే అభ్యర్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈనెల 18 న చీఫ్ సూపరింటెండెంట్ పరీక్షలు విభాగం విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ దేశం పోచంపల్లి వద్ద రిపోర్ట్ చేసి పరీక్ష నిర్వాహణ గురించి సిట్టింగ్ స్క్వాడ్ విధుల నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు ఈనెల 19 21 22 తేదీలలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహించి శాంతి భద్రతలకు కలగకుండా చూడాలన్నారు. తనిఖీ చేసే సమయంలో మహిళలకు ప్రత్యేకత సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలెక్ట్రానిక్ పరికరాలు అనుమతించకూడదని, అభ్యర్థులను 30 నిమిషాల ముందుగా పరీక్ష కేంద్రంలో అనుమతించాలని, పరీక్షల నిర్వహణకు కంప్యూటర్ సక్రమంగా పనిచేస్తున్న లేవా తనిఖీ చేసి సరైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

మహిళ కడుపులో నుండి ఏడున్నర కేజీల కణితి తొలగింపు

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలోని విజయ ఆస్పత్రిలో డాక్టర్ ఎంఎస్ జనరల్ సర్జన్ కంభంపాటి వంశీకృష్ణ అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి మహిళ ప్రాణాలు కాపాడారు.డాక్టర్ వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం..అనంతగిరికి చెందిన ఉమారాణి కడుపులో నొప్పితో బాధపడుతూ బుధవారం వైద్యశాలకు వచ్చిందని తెలిపారు.సంబంధిత పరీక్షలు నిర్వహించి కడుపులో కణితి ఉన్నట్టుగా గుర్తించామన్నారు. వెంటనే శస్త్రచికిత్స చేసి కణితిని తొలగించామన్నారు. థైరాయిడ్ గ్రంధి హార్మోనులు, ఓవరియన్ల హార్మోనుల అసమతుల్యత వల్ల ఈ కణుతులు ఏర్పడతాయని తెలిపారు.వీటిని వెంటనే గుర్తించి



శాస్త్ర చికిత్స ద్వారా తొలగించాలని, లేనిపక్షంలో అవి పగిలి పోతే ప్రాణాలకు హాని కలుగుతుందని డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు.అరుదైన శస్త్ర చికిత్స చేసి మహిళా ప్రాణాలు కాపాడిన డాక్టర్ వంశీకృష్ణను పేషెంట్ తాలూకు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.


అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

గురువారం 18 మే 2023

శ్రీరాములు మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన గుండా శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కందగట్ల వాసు, చెనగోని రాజశేఖర్ గౌడ్ , పందిరి సతీష్ ఉన్నారు.

ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో సీపీఆర్ చేయడం వల్ల గుండెపోటు నుంచి మనుషులను రక్షించవచ్చు అని చెప్పారు. గుండెపోటు వచ్చిన వెంటనే సీపీఆర్ చేస్తే ఆగిపోయిన గుండె తిరిగి పనిచేస్తుందన్నారు. సీపీఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరు సీపీఆర్ శిక్షణ తీసుకొని అవగాహన పొంది ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అలగడప వైద్యాధికారి మైనుద్దీన్, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి, సూపర్డెంట్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో అక్రమాల్ని అరికట్టాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దుగినవెల్లి, ముత్యాలమ్మగూడెం, ఎరసానిగూడెం కమ్మగూడెం గ్రామాలల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలని ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారాన్ని చెల్లిస్తానని ప్రభుత్వం ప్రకటించిన ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ ప్రారంభించలేదన్నారు. కొనుగోలు కేంద్రాలలో గోనె సంచుల కొరత తీవ్రంగా ఉందని సరిపడ గోనె సంచులను అందించడం లేదని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు అక్రమాలకు పాల్పడుతున్నారని తూకం విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన తూకం కాకుండా ఎక్కువ తూకం వేస్తున్నారని తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. తడిసిన ధాన్యాన్ని మద్దత కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నిర్వహణ కమిటీ సీరియల్ టోకెన్ విధానం లేక ఒక్కో బస్తాకు నాలుగు రూపాయలు చొప్పున చెల్లిస్తేనే లారీ లోడింగ్ చేస్తున్నారని, ఒక్కో ధాన్యం కుప్పకు 1000 ఇస్తేనే తూకం వేస్తున్నారని పలు రైతులు చెప్పినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, టెంట్ లేక ఎండ తాకిడికి రైతులు విలవిలాడుతున్నారన్నారు. తరుగు తీయడం, బిల్లుల్లో కోతలు పెట్టడం ద్వారా రైతులకు తీవ్ర నష్టం కలుగుతున్నదని వివరించారు. క్షేత్రస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపించిందని దీంతో రైతులు తీవ్ర మనోవ్యధకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తక్షణమే స్పందించకపోతే పెద్ద ఎత్తున రైతుల పక్షాన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు గుడుగుంట్ల రామక్రిష్ణ, శాఖ కార్యదర్శి పెంజర్ల కృష్ణ, ఉపసర్పంచ్ జాల ఆంజనేయులు, ప్రవీణ్, రైతులు కాడింగు యాదయ్య,యల్లయ్య, చెరుకు రాజు,మల్లయ్య కట్ట పద్మ, తుమ్మల ప్రతాప్ మాదనర్సింహా,కనుకుల శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి, పురుషోత్తం రెడ్డి,మందడి సందీప్ పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. బుధవారం ప్రాథమికోన్నత పాఠశాల గాంధీ పార్క్ నందు మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఒక కోటి 86 లక్షల రూపాయలతో చేపడుతున్న పనుల నాణ్యతను పరిశీలించి వేగవంతంగా పనులు పూర్తి చేసి పాఠశాల ప్రారంభం నాటికి అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున పాఠశాల ముందు భాగంలోని ఖాళీ స్థలాన్ని మూతశాలలు మరుగుదొడ్లు నిర్మించుటకు కేటాయించాలని తాసిల్దారును ఆదేశించారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపడుతున్న పనులకు అవసరమైన ఇసుకను ఎప్పటికప్పుడు అందించాలని కావాల్సిన సిమెంటును జిల్లా విద్యాధికారి ద్వారా సరఫరా చేస్తామని పనులు జాప్యం కాకుండా చూడాలని కోరారు. పనులు పూర్తికాగానే స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులో తేవాలని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాల ఆధునికీకరణ, మౌలిక సదుపాయాల కల్పన తదితర విషయాలను తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల సంఖ్య పెంచుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె మాధవి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ,మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, ఏఈఈ చిల్లంచర్ల ఆదినారాయణ, ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ కురువ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మరణించిన కూలీలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



దామరచర్ల మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన గిరిజన వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం వెళుతుంటే దాచేపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించగా పలువురు గాయపడ్డారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్రేషియా చెల్లించాలని, గాయపడ్డ వారికి పూర్తి వైద్యం చేయించాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ కోరుతుందని జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరణించిన వారికి సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తుందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందన్నారు.

ఉపాధి కూలీలకు వేసవి అలవెన్స్ 50 శాతం ఇవ్వాలి

• వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారిఐలయ్య

నవతెలంగాణ-నకిరేకల్



ఉపాధి హామీ కూలీలకు వేసవి అలవెన్స్ ఎక్కడ అమలు చేయడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలిపారు. బుధవారం మండలంలోని తాటికల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు తగ్గించడం వల్ల చేసిన పనులకు నెలల తరబడి వేతనాలు రావడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు నిధుల కుదింపుతో పాటు కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టరక్షణ కోసం కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ఉపాధి దూరమైందన్నారు.పనిచోట ఫోటోలు అప్లోడ్ చేసే విధానాన్ని తీసుకురావడం వల్ల గ్రామీణ ప్రాంతంలో నెట్వర్క్ సిగ్నల్స్ లేని చోట ఫోటోల కోసం గంటల తరబడి ఆగాల్సిన దుస్థితి ఉందన్నారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయించిన 272 రూపాయలు కొలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని, గతంలో చేసిన పనుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మే నెలలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ 50శాతం కలిపి అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి సాకుంట్ల నరసింహ, తాటికల్లు గ్రామ అధ్యక్షులు గంగాదేవి మమత, కార్యదర్శి, చెనగోని సైదులు, సంఘ గ్రామ నాయకులు హాజీరాల పుల్లారావు, సిరికొండ సంతోష్, ఆకిటి రాజ్యం, మొగిలి బుచ్చయ్య, పోలగోని సైదమ్మ, కొండల్ శివకుమార్ పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలి

• 22న కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-మునుగోడు



నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని జీఎంపీఎస్ నల్లగొండ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, బోనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గొల్ల కురుమల అభివృద్ధి కోసమే గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్తున్న ప్రభుత్వం 2017లో ప్రారంభించి నేటికీ పూర్తి చేయకుండా కాలయాపన చేస్తుందని, ఎన్నికలు వచ్చిన సందర్భంగా గొర్రెల పంపిణీ ప్రారంభిస్తున్నట్లుగా ప్రకటించి పంపిణీ చేయకుండా లబ్ధిదారులను పక్కదారి పట్టించడాన్ని నిరసిస్తూ ఈనెల 22వ తేదీన నల్లగొండ కలెక్టరేట్ ముందు లబ్ధిదారులతో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. మే మొదటి వారం నుండి సెప్టెంబరు చివరినాటికి ఈ పథకాన్ని పూర్తి చేస్తామని పదేపదే అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రకటిస్తున్న నేటి వరకు నకిరేకల్, దేవరకొండ, నాగార్జునసాగర్, నల్లగొండ నియోజకవర్గాల్లో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు కూడా తీసుకోవడం లేదని విమర్శించారు. మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో నగదు బదిలీ చేసి ఎన్నికల అనంతరం గొర్రెల పంపిణీ ప్రారంభించి నియోజకవర్గ మొత్తంలో కేవలం 167 మంది లబ్ధిదారులకు మాత్రమే గొర్రెల పంపిణీ చేసి మిగతా వారికి ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు అప్పులు చేసి తమ వాటాగా రూ.43,750 చెల్లించి ఆర్థికంగా నష్టపోయారని, లబ్ధిదారుల ఖాతాలో నగదు ఉన్నప్పటికీ ఎందుకు వారికి గొర్రెలను ఇవ్వటం లేదో ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణమే గొర్రెల పంపిణీ పూర్తి సబ్సిడీ ఇచ్చి లబ్ధిదారుల ఖాతాలో నగదు బదిలీ చేయాలని, ఈనెల 22వ తేదీన నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో జిల్లాలో పెండింగ్లో ఉన్నటువంటి లబ్ధిదారులందరూ, వృత్తి శ్రేయోభిలాషులు, గొల్ల కురుమ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, మునుగోడు నియోజకవర్గ నాయకులు కొండే శ్రీశైలం, గాజుల అంజయ్య, జనిగలయాదయ్య, నరసింహ, స్వామి, యాదయ్య, బిక్షమయ్య శ్రీను, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



వీఓఏల సమస్యలను పరిష్కరించాలి

• సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

31 రోజులగా వీవోఏలు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ సహాయ కార్యదర్శి మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో చేస్తున్న సమ్మెకు బుధవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. వివోఏలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని ప్రభుత్వ నిర్ణయించిన పలు కార్యక్రమాలను జయప్రదం చేయుటలో ప్రధాన పాత్ర వహిస్తున్నారని చెప్పారు. ఎండలను సైతం లెక్కచేయకుండా మహిళలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. అనేకమార్లు ప్రభుత్వం వీరిని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చిందని ఆ హామీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు సైదులు, సంఘం నాయకులు కప్పల లక్ష్మి, కలమ్మ చంద్రకళమ్మ, రాములు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు జాబ్ మేళా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు నేడు ఉదయం 9 గంటలకు విజేత డిగ్రీ, పిజి కళాశాల మిర్యాలగూడ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎస్. పద్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి నుండి పీజీ, ఐటిఐ, చదివి 18 నుండి 35 సంవత్సరాల వయసు గల అభ్యర్థుల అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత బయోడేటాతో పాటు సూచించిన సమయంలో ఇంటర్వ్యూ కు హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7095612963 ను సంప్రదించాలని సూచించారు.

మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలి

• కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



దేశసంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ మతోన్మాద విద్వేష రాజకీయాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దదింపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవన్‌లో మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బండ శ్రీశైలం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్రోద్యమ కాలం నుండి నేటి వరకు ప్రజల ప్రజా సమస్యలపైన నికరంగా పోరాడుతున్న నిజమైన దేశభక్తులు కమ్యూనిస్టులేనని అన్నారు. దేశంలో చెట్టుపేరు చెప్పుకుని కాయలు అమ్మినట్లుగా దేశభక్తి ముసుగులో ప్రజాసంపద కొద్దిమంది కార్పొరేట్లకు నరేంద్ర మోడీ దోచి పెడుతున్నారని విమర్శించారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో నిర్మించుకున్నాం రైల్వే, బీఎస్ఎన్ఎల్, బ్యాంకులు, ఇన్సూరెన్స్, విమానయానం, భూములు, గనులు, చమురు, రహదారులు, సహజ వనరులతో పాటు రక్షణ రంగాన్ని సైతం కారుచౌకగా అమ్ముతూ కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు బీజేపీ వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న దేశభక్తులు కమ్యూనిస్టులేనన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ప్రవేశపెట్టిన 39 లక్షల కోట్ల బడ్జెట్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే వెంపర్లాడడం జరిగిందని విమర్శించారు. ఒకపక్క కరోనా వచ్చి ఉపాధి పోయి దారిద్రం పెరిగి, ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం అవుతుంటే పేదలకు నిరుద్యోగులకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం సంక్షేమ రంగాలకు బడ్జెట్‌లో కోత పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చూసిన బీజేపీకి కర్ణాటకలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ప్రజల్లో వస్తున్న అసంతృప్తిని పక్కదారి పట్టించడానికే మతం ముసుగులో వివాదాలు సృష్టిస్తున్నారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. దేశవ్యాప్తంగా కార్మికులు రైతాంగం జరుపుతున్న ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్, మండల నాయకులు యాసరాణి శ్రీను, సాగర్ల మల్లేష్, పగడాల కాంతయ్య, ఎట్టయ్య, పగిళ్ల సైదులు, జీడిమడ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

21న ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఐదు నెలల ఫౌండేషన్ కోర్సుకు దరఖాస్తు చేసుకున్న నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల అభ్యర్థులకు ఈనెల 21న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు శ్రీ చైతన్య హై స్కూల్ దేవరకొండ రోడ్ నల్లగొండ నందు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ డీడీ సల్మాభాను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు నేటి నుండి tsstudycircle. co. in ద్వారా హాల్ టికెట్లను పొందాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందుగా చేరుకోవాలని సూచించారు.

లింగమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



వడదెబ్బకు గురై మరణించిన జిట్ట లింగమ్మ(60) కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణానికి చెందిన జిట్ట లింగమ్మ ఎండల తీవ్రతకు తట్టుకోలేక వడదెబ్బతో మంగళవారం రాత్రి మరణించినట్లు తెలిపారు. పుట్టుకతో (చెవిటి) అంగవైకల్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న లింగమ్మ మరణంపట్ల ఆయన సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జిట్ట చంద్రయ్య, బొందయ్య, క్రిష్ణ, నర్సింహ, యాదయ్య, గణేష్, ముత్యాలు, రమేష్, ఈశ్వరమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

ముగిన సీఎం కప్ టోర్నమెంట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ముగిసాయి. ఈ ముగింపు ఉత్సవాలకు ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రశంసా పత్రములు అందజేశారు. ఈ క్రీడలలో కబడ్డీ మొదటి బహుమతి నార్కట్ పల్లి జట్టు, వాలీబాల్ మొదటి బహుమతి అక్కినపల్లి జట్టు, కోకో నెమ్మని జట్టు మహిళా కబడ్డీ నార్కట్ పల్లి జట్టు బహుమతులు గెలుచుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి గౌడ్ ఎంఈఓ నరసింహ, సర్పంచ్ స్రవంతి, దాసరి రాజు, పిడీ రామస్వామి , పిఈ టిలు శ్రీదేవి, నాగమణి, గణేష్, కుమార్, వెంకటేశ్వర్లు, శ్రావణ్, పంచాయతీ కార్యదర్శి సూభానుద్దీన్ పాల్గొన్నారు.

క్యాబినెట్‌లో ఉద్యోగుల సమస్యలు చర్చించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రేపు జరగనున్న రాష్ట్ర కాబినెట్ సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై చర్చించి పరిస్కారం చూపాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరత్ నాయక్ కోరారు. బుధవారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2022 జనవరి, జులై నెలల డీఏ లు 2023 జనవరి నెల డీఏ ఇవ్వాల్సి ఉందని వాటిపై చర్చించి ఆమోదం తెలపాలని అయన కోరారు. దాంతో పాటు ఉపాధ్యాయ పదోన్నతులపై చర్చించి ఆంధ్రప్రదేశ్‌లో అమలు పరుస్తున్నట్లు ఇద్దరు ఎంఈవోలను నియమించేలా తీర్మానం చేయలని కోరారు. విద్య శాఖలో అన్ని రకాల పదోన్నతులు ఇచ్చేలా నిర్ణయం తీసుకోని ఉపాధ్యాయులకు మేలు చేకూర్చాలని సూచించారు. రెవిన్యూ, హెూమ్, పంచాయతీ రాజ్ శాఖలలో ప్రమోషన్ కల్పించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గోపి నాయక్, లాలు నాయక్, జామ్లా నాయక్, సైదా నాయక్, బాబుసింగ్ నాయక్, కోట్య నాయక్, మోతిలాల్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో రాణించి గుర్తింపు తేవాలి :ఎంపీపీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

క్రీడలలో రాణించి మిర్యాలగూడ మండలానికి గుర్తింపు తేవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు నూకల సరళ హనుమంత్‌రెడ్డి కోరారు. సీఎం కప్ బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కబడ్డీ, వాలీబాల్, ఖోఖోలలో చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు. కబడ్డీ క్రీడలో మొదటి బహుమతి ఆలగడప, రెండవ బహుమతి తడకమల్ల జట్లు గెలుపొందాయి. వాలీబాల్ క్రీడలలో మొదటి బహుమతి మిర్యాలగూడ రెండవ బహుమతి శ్రీనివాస నగర్ జట్లు గెలుపొందాయి. గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలతో పాటు మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంత్ రెడ్డి క్రీడా దుస్తులను బహుకరించారు. ఇదే ప్రోత్సాహంతో జిల్లాస్థాయి క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ప్రతిభ అవార్డులు గెలుపొందాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, తాసిల్దార్ అనిల్ కుమార్, ఎంఈఓ బాలాజీ నాయక్, ఎంపీఓ వీరారెడ్డి, సూపరిండెంట్ కరుణాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరత్నం, సైదులు, వెంకటయ్య, ఏడుకొండలు, దేవేందర్‌రెడ్డి, జనార్ధన్, శోభారాణి ఇందిరా, షమీం అక్తర్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్లు ధాన్యం దిగుమతిలో వేగం పెంచాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి

రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతిలో వేగం పెచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని భీమనపల్లి గ్రామపంచాయతీలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతులందరూ ధాన్యం కేంద్రాలలో పోశారు. ప్రభుత్వం సరైన రవాణా సౌకర్యం కల్పించాక వచ్చిన లారీలకు లోడ్ చేసిన తర్వాత వారం రోజుల నుండి మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకుండా కొర్రీలు పెట్టడం వలన సరైన సమయంలో లారీలు కొనుగోలు కేంద్రాలకు రాకపోవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మిల్లర్లు ధాన్యం దిగుమతి వేగవంతంగా చేయడం లేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్, డీఎస్ఓ, ఇతర సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సింగం రాములు, పిఏసిఎస్ డైరెక్టర్ అలుగుబెల్లి సుధాకర్‌రెడ్డి, చెన్నారెడ్డి, జానయ్య, ఎల్లమ్మ, రాములు, కృష్ణ, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 4.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

• అదనపు కలెక్టర్ భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



జిల్లాలో ఇప్పటి వరకు 4.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. 61,696 మంది రైతుల వద్ద 4.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నట్లు తెలిపారు. దీనికి గాను 1,014 కోట్లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికీ 762 కోట్లు రైతులకు బిల్లులు చెల్లించామన్నారు. మిగిలిన 1.55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాగార్జునసాగర్, దేవరకొండ, నకిరేకల్ నియోజకవర్గాలలో 30 వేల మెట్రిక్ టన్నుల చొప్పున ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, నల్గొండ నియోజకవర్గంలో 40 వేల మెట్రిక్ టన్నులు, మిర్యాలగూడ, మునుగోడు నియోజకవర్గం 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని తెలిపారు. మిల్లర్లకు ప్రోక్యూర్మెంట్ ధాన్యం కేటాయింపు పెంచినట్లు చెప్పారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో ఉన్న మిల్లులలో ప్రతిరోజు నాలుగు లారీల చొప్పున ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు. గత నెల ఏప్రిల్ 16న కొనుగోలు ప్రారంభించామని, నెల రోజుల వ్యవధిలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. మిల్లర్లు కచ్చితంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. రబీలో 3.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ఈ సీజన్లో ఇప్పటికే 4.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని కాపువారిగూడెం గట్టుమీద తండా గ్రామాలలో పోడు భూముల లబ్దిదారుల ఎంపికకు కసరత్తు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే నోముల భగత్ ఫిర్యాదు మేరకు తిరస్కరించిన దరఖాస్తులను తిరిగి పరిశీలిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలలో పోషకాలు కలిగిన పోర్టుఫైడ్ బియ్యం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తామన్నారు జూన్ నెలలో అన్ని రేషన్ దుకాణాలకు పోషకాలు కలిగిన బియ్యాన్ని సరఫరా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో చెన్నయ్య డీఏవో రాధా నాగార్జున సాగర్ ఎఫ్ఆర్ఓ ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్‌లో డ్రై'నై'జీ

• డాక్టర్స్ కాలనీలో చెరువులు తలపించేలా మురుగునీరు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మునిసిపాలిటీలోని ఏవీఎం స్కూల్ నుంచి డాక్టర్స్ కాలనీకి వెళ్లే దారిలో డ్రైయినేజీ వవ్యస్థ లేకపోవడంతో ఇండ్లలోనుంచి వచ్చే మురుగునీరు చెరువులను తలపించేలా నిల్వ ఉంటున్నాయి. నిత్యం ఆ మురుగునీటిలో పందులు తిరుగుతుండటం, దుర్వాసన వెదజల్లుతుండటంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు, పాలకులకు ఈ విషయం తెలిసినా చూసీచూడనట్లు ఉంటూ, పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు, పాలకులు ఇకనైనా ఏవీఎం స్కూల్, డాక్టర్స్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. అతిత్వరలో సమస్య పరిష్కరించకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


పీహెచ్‌సీ భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గపరిధిలోని ఆరు మండలాలపరిధిలో 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు.ఈనెల 18వ తేదీ వరకు ఆయా గ్రామ పంచాయతీలు తీర్మానాలు చేసి ప్రతిపాదనలు పంపించాలన్నారు .మూడురోజుల కింద ఏరియాస్పత్రిలో నూతన డయాలసిస్,బ్లడ్‌బ్యాంక్ స్టోరేజ్ కేంద్రాన్ని శంకుస్థాపన చేశామన్నారు.నియోజకవర్గంలో వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు

వృద్ధులకు వస్త్రదానం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలోని భోనగిరి ఆగ్నేసమ్మ 35వ వర్థంతి సందర్భంగా బుధవారం కుమారుడు బోనగిరి ప్రకాష్‌బాబు, కళాకారుల సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు వృద్ధులకు వస్త్రదానం, అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో సిస్టర్ రూబీ, గ్రంథాలయ చైర్మెన్ భద్రంరాజు వెంకట రామారావు, బోనగిరి ఆనంద్,బోనగిరి జోష్,రాణి, సరిత పాల్గొన్నారు.





నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని ఏపూరులో వ్యవసాయ శాఖ,పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని విత్తన దుకాణాలను బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి దివ్య మాట్లాడుతూ విత్తన డీలర్లందరూ నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలన్నారు. తప్పనిసరిగా వచ్చే ప్రతి రైతుకు స్టాకుబోర్డు,ధరల పట్టిక కనపడేటట్టుగా ప్రదర్శించాలని తెలిపారు.డీలర్ అమ్మే ప్రతి సీడ్ కంపెనీ యొక్క ఇన్ ఇన్వాయిస్‌లను తనిఖీ సమయంలో చూపించాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని సూచించారు.రైతులు వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేయబడిన లైసెన్స్ గల డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో రశీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.బిల్‌పై డీలరు సంతకంతో పాటు రైతు సంతకం చేయాలని, బిల్‌ని జాగ్రత్తగా పంటకాలం పూర్తి అయ్యేంత వరకు భద్రపర్చుకోవాలన్నారు. రైతుల ఆశలను అదునుగా చేసుకొని గ్రామాలలో తిరుగుతూ ఎలాంటి లైసెన్స్ లేకుండా రైతులకు బిల్స్ ఇవ్వకుండా ఎవరైనా విత్తనాలను రైతులకు అమ్మాలని చూస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు.ఇలాంటి వారి వద్ద విత్తనాలను కొని మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్యర్యంలో మజ్జిగపంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆ సంఘం జాతీయ అధ్యక్షులు రాజు దేశ్ పాండే ఆదేశానుసారం కోటినాయక్‌తండా,గుర్రంతండాలలో మరిపెద్ది శేఖర్ గురుస్వామి అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సూర్యాపేట విభాగం, చివ్వెంల మండల ఇన్‌చార్జి బానోతు నాగు గురుస్వామి నేతృత్వంలో పాదాచారులకు, బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడం కోసంమజ్జిగ పంపిణీ చేశామన్నారు.అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సమాజ సేవలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధరావత్ లక్ష్మణ్, బానోతుశంకర్,బోనోతు సైదా, బానోతులింగ, తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని చెట్లముకుందాపురం సర్పంచ్ రాయిరాల శోభారాణి మామ రాయిరాల కాంతయ్య దశదిన కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి బుధవారం హజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జూలకంటి వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నునావత్‌సైదులు, హుస్సేన్, దేవేందర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



పశ్య రామిరెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యాలను సాధించేందుకు పశ్య రామిరెడ్డి చేసిన సేవలు మరువలేనివని ప్రియదర్శని విద్యాసంస్థల అధినేత పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం పశ్యా రాంరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.హుజూర్‌నగర్ ప్రాంతంలో పార్టీ విస్తరణకు ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు నమ్మిన సిద్ధాంతాల కోసం పార్టీ ఆవిర్భావం నుండి తాను మరణించేంతవరకు కట్టుబడి ఉన్నాడు అన్నారు అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 991/1000 మార్కులు సాధించిన కుంజివరపు వైష్ణవిదేవిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, కేవీఎన్.మూర్తి,పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కె.సూర్యనారాయణ, జడ శ్రీనివాస్,గుండా రమేశ్, దొంతగాని సత్యనారాయణ, పున్నయ్య, జడ వెంకన్న, సైదులు, కొట్టు మోహన్‌రావు, పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే శ్రీలక్ష్మి థియేటర్ సమీపంలో డేరాలు వేసుకొని నివసిస్తున్న నిరుపేద బాలింతరాలు గోపమ్మకు బుధవారం ఉప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తరపున రూ.2 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరుపేదలకు తమ సంస్థ తరఫున ఆర్థికసాయం అందిస్తూ ఆదుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పెండ్యాల నాగరాజు,మాశెట్టి చిరంజీవి, ముప్పాలరామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె రవికుమార్‌గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పల్లె రవికుమార్‌గౌడ్‌ను బుధవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి



శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఆశీస్సులతో కార్పొరేషన్ రవికుమార్‌గౌడ్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమతుల య్యార న్నారు. రవికుమార్‌గౌడ్ సారథ్యంలో అర్హులైన గౌడ, గీత కార్మిక పేదలకు మరింత సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు.

అమరులత్యాగాలలను స్మరించుకోవడానికి వర్ధంతిసభలు

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా ఉద్యమాల్లో పాలకుల చేతిలో అసువులు బాసిన అమరులను వారి స్మృహలను జ్ఞాపకాలను స్మరించుకోవడానికి వర్ధంతి సభలను జరుపుకుంటామని ప్రజా యుద్ధనౌకగద్దర్ అన్నారు.మంగళవారం రాత్రి తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని సంతలో ప్రజాకళాకారుడు బహుజన యుద్ధనైక, వైఎస్‌ఆర్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిఏపూరి సోమన్న ఆధ్వర్యంలో జరిగిన మారోజు వీరన్న వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు.ఉద్యమాల ఖిల్లా నల్లగొండ సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో సాయిధ తెలంగాణ పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారన్నారు.పోరాటాల ఖిల్లా నియోజకవర్గ కేంద్రంలోని కరివిరాల, కొత్తగూడెం గ్రామంలో జన్మించిన మారోజు వీరన్న ఈ దేశంలో కులవర్గం నిర్మించాలని ఉద్దేశంతో ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసి ఉద్యమాలు నిర్వహిస్తున్న సమయంలో పాలకుల బూటకం ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపారన్నారు.పేద ప్రజల పక్షాన పోరాడిన నాయకులు చిరకాలం వారి జీవితాల్లో చిరస్మరణీయంగా ఉండాలన్నారు. విప్లవసంస్థలో ప్రజాఉద్యమాల్లో పనిచేస్తూ ప్రజల కోసం కొన్ని వేలమంది తమ ప్రాణాలర్పించారని చెప్పారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన సాగుతుందని తెలంగాణ రాష్ట్ర వస్తే దళితుని ముఖ్యమంత్రి చేస్తానన్న చంద్రశేఖర్‌రావు మోసపూరిత పరిపాలన సాగిస్తున్నాడన్నారు. ఆనాడు నేను, మారోజు వీరన్న ఇద్దరం కలిసి సామాజిక తెలంగాణ, ప్రజా చైతన్య తెలంగాణ కోసం పోరాడామని అప్పుడు ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ తప్పుడు కేసులు, బూటకపు ఎన్‌కౌంటర్లతో మారోజు వీరన్నను కాల్చి చంపారని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అలానే పాలనను కొనసాగిస్తూ ప్రశ్నించే గొంతుకలపై కేసులు విధిస్తూ దాడులకు పాల్పడుతున్నారన్నారు.దళితబంధు పేరుతో హైదరాబాదులో దళిత భూమి అమ్మి



దళితులకు కొంతమందికే ఇస్తున్నారని, మొదటి నుండి ఇలానే అణగారిన వర్గాలను మోసం చేస్తున్నారన్నారు.క్యాబినెట్లో ఎక్కువ రిజర్వేషన్ కులాలు ఉన్నవారికి వెలమ, రెడ్డి కులాల వారికి 4, 6 కి మంత్రి పదవులు ఇచ్చారని అందుకే ఇది దొరలపాలన అన్నారు.షర్మిల చేస్తున్న పోరాటాన్ని చూసి ఓర్వలేకనే ఆమెపై పోలీసులతో దాడి అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు.ఆడబిడ్డపై పోలీసులతో దాడి చేయించే కిందిస్థాయికి దిగజారన్నారు.ఇప్పటికైనా ప్రజలు కేసీఆర్ మోసాన్ని గమనించి రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను గద్దె దింపాలని ప్రజలును కోరుతూ మారోజు వీరన్న ఆశయాలను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ,వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు పిట్ట రాంరెడ్డి, గట్టు రామచంద్రారావు, ప్రొఫెసర్ ఖాశీం, గిద్దె రామనర్సయ్య, గాయకుడు రాంబాబు, కె.మల్లయ్య, ఎల్లాంల యాదగిరి, కడెం లింగయ్య, దుస్సా రామ్మూర్తి, తన్నీర్ రామ్‌ప్రభు, వంగరి బ్రహ్మం తదితరుల పాల్గొన్నారు.అనంతరం పాటమ్మ పాటల సీడీని ఆవిష్కరించారు. చేశారు.

మరింత భాద్యతగా పనిచేస్తా

- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- రాబోయే ఎన్నికలలో 4 నియోజకవర్గాలలో కాంగ్రెస్ గెలుపునకు కృషి
- రెండోసారి డీసీసీ అధ్యక్షుడిగా చెవిటి వెంకన్నయాదవ్ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేట

మరింత భాద్యతగా పనిచేస్తానని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు.బుధవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో రెండోసారి డీసీసీ అధ్యక్షుడిగా చెవిటి వెంకన్నయాదవ్ ఎన్నికైన సందర్భంగా పట్టణ అధ్యక్షులు యండి అంజద్‌అలీ,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బైరు శైలేందర్‌గౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తనపై నమ్మకం ఉంచి రెండవసారి జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తనపై పూర్తి విశ్వాసంతో రెండోసారి అధిష్టానం జిల్లా అధ్యక్షుడిగా నియమించిందని,దీంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు.పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత భాద్యతాయుతంగా పని చేస్తానని చెప్పారు. పార్టీకి పూర్వ



వైభవాన్ని తీసుకొచ్చేందుకు పార్టీ పటిష్టతకు కృషిచేస్తానని తెలిపారు.తన రాజకీయ జీవితం మొత్తం కూడా రాంరెడ్డి దామోదర్‌రెడ్డి నాయకత్వంలో పనిచేశానని తెలిపారు.ఎన్నో ఒడిదొడుకులు వచ్చిన ఎదుర్కొని క్రమశిక్షణను కాంగ్రెస్ నేర్పించిందని తెలిపారు. నిత్యం కార్యకర్తలతో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పనిచేశానన్నారు.అంతా క్రమశిక్షణతో పని చేయడంతో రెండోసారి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించారన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రెండుసార్లు తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టానని అన్నారు.చెవిటి వెంకన్నయాదవ్ నియామకం పట్ల ఆ పార్టీ జిల్లా కార్యవర్గవర్గం హర్షం వ్యక్తం చేసింది.అనంతరం ఆయన్ను పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఇంతకుముందు తనకు సహకారం అందజేసిన మండల, బ్లాక్, అధ్యక్షులకు జిల్లా కార్యవర్గానికి,పార్టీ కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాలే యూనియన్ భవనాలు



- అడ్డు చెప్పలేని పరిస్థితిల్లో ఉన్నతస్థాయి యంత్రాంగం
- నవ్వుల పాలవుతున్న పట్టించుకోని యూనియన్ నాయకులు
- యూనియన్ నాయకుల నియంత పోకడలపై రోడ్డుకెక్కిన ఇద్దరి ఉద్యోగులు
- కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో వైద్య ఉద్యోగులకు, యూనియన్ నాయకులు మధ్య తీవ్ర స్థాయిలో రచ్చ రోడ్డుకి ఎక్కింది.ఇటీవల వైద్య ఉద్యోగులు యూనియన్ నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూన్నారని ఉద్యోగాలు చేసే పరిస్థితి లేకుండా చేస్తున్నారని వైద్య ఉద్యోగులు చావా జ్యోతి, సల్వాది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో ఆరోపించిన విషయం అందరికీ విధితమే.ఈ మేరకు ఆ సంఘం యూనియన్ నాయకులు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఐనా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం కొసమెరుపు.ప్రభుత్వ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం ఏంటని పలువురు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా యూనియన్ నాయకులకు అండగా పై అధికార యంత్రం ఉంటుందని భావిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు సమస్యలు తీర్చకపోతే వైద్య ఆరోగ్యశాఖ నవ్వుల పాలవడం ఖాయమని కనిపిస్తుంది. సూర్యాపేట కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఇప్పటికైనా స్పందిస్తారో లేదో వేచి చూడాలి.ఉన్నత స్థాయి అధికారుల లోగుట్టు యూనియన్ నాయకులకు తెలవడంతోనే ఈ తతంగమంతా నడుస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

అంగన్వాడీకేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలోని అంగన్వాడీకేంద్రాన్ని కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.బుధవారం సూర్యాపేట పట్టణంలోని శ్రీనగర్‌కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి పౌష్టికాహారం కేంద్రంలో వారు పెడుతున్న ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు. పిల్లల మానసిక అంశాలను గమనిస్తూ ఉండాలన్నారు. కేంద్రంలో ఉన్న పిల్లలను అక్షరాలు, రైమ్స్ వారితో చెప్పించారు.కేంద్రంలో ఉన్న ఇద్దరు చిన్నారు లను వారి శరీరం బరువును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. చిన్నారుల బరువు తగ్గుదల గల కారణాలను విశ్లేషించి తదనుగుణంగా పోషకాహారాన్ని



అందించాలని సూచించారు. అంగన్వాడీకేంద్రంలో ఉంటున్న పిల్లల బరువు, ఎదుగుదల తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రిజిస్టర్లను హాజరు పట్టికను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు అందిస్తున్న భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట అర్బన్ సీడీపీఓ కిరణ్మయి, ఆయా జయమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

పలువురికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో మంగళవారం విద్యుత్ సర్క్యూట్‌తో మూడు పూరిళ్లు కోల్పోయిన వారిని, ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించిన నాగెళ్ళి సందీప్ కుటుంబాన్ని ఎంపీపీ నెమ్మాది భిక్షం బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టాన్ని అంచనా వేసి బాధితులను



ప్రభుత్వపరంగా నష్ట పరిహారం అందచేయాలని, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి చొరవతో బాధిత కుటుంబాలకు సహాయ సహకరాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు, సర్పంచ్ కోటమ్మ సత్యానారాయణ, ఆర్‌ఐ దైద స్వప్న, నాయకులు కొండజానకిరాములు, మీసాల లచ్చయ్య, లింగయ్య, యగ్గడి మురళి, అప్పయ్య, మామిడి శోభన్, బుజ్జయ్య సైదులు, మత్తయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.



వీఓఏల సమస్యల పరిష్కారానికి చొరవ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సీఎం కేసీఆర్ ఐకేపీ వీఓఏల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవడం జరుగుతుందని ఐకేపీ వీఓఏల సంఘం అధ్యక్షురాలు మారెపెల్లి మాధవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన సమావేశంలో బీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీతో కలిసి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా ప్రతి ఉద్యోగికి కార్మికునికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.అన్ని వర్గాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు .త్వరలోనే ఐకెపి వివోఏ లు తీపి కబురు వినడం ఖాయమన్నారు .తొందరపడి సమస్యలు కొని తెచ్చుకోవద్దని సూచించారు.వీఓఏలకు త్వరలో వేతనం పెంపుదల ఉంటుందని, తొందరపడి సమ్మె పోతే సమస్య మరింత జటిలమవు తుందన్నారు.జిల్లా అధ్యక్షురాలు శారద అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మచందర్, జిల్లా కార్యదర్శి పండగ శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్‌నాయక్, సంధ్యసైదులు, మల్లేష్, సరిత ,ముత్తయ్య శ్రీనునాయక్, అలివేలు మంగ, అంజి,బాబు, చంద్రకళ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయద్దని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యంలో తేమశాతాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం గ్రామంలోని పంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో పారిశుధ్యం పరిశీలించాలని, పారిశుధ్యం సరిగా నిర్వహించాలని, పిచ్చిమొక్కలు,ప్లాస్టిక్ వంటివి తొలగించాలని సూచించారు. ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం వేగవంతం చేయాలని, గ్రామపంచాయతీ భవనానికి రంగులు వేయించాలని సూచించారు. స్మశాన వాటిక దగ్గర జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించి, గ్రామంలో అన్ని రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, మండల వ్యసాయాధికారి కృష్ణసందీప్, ఏపీఎం అజయ్, ఎంపీఓ నరేష్, ఆర్ఐ స్వప్న, సీసీ సైదులు, ఏఈఓ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో...

కల్తీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు

నవతెలంగాణ-కోదాడరూరల్

నకిలీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.బుధవారం వ్యవసాయ , పోలీస్ శాఖ వారు సంయుక్తంగా పట్టణంలో ఉన్న విత్తన దుకాణాలను తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా నిల్వ ఉన్న విత్తనాలను పరిశీలించారు. లైసెన్స్ కలిగిన అధీకృత డీలర్లు విత్తనచట్టం ప్రకారం విత్తనాలను కొనుగోలు, నిల్వ చేయాలని ఆదేశించారు.ఈ విషయంలో ఎటువటి అలసత్వం ప్రదర్శించిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వాసు, వ్యవసాయ అధికారిణి రజని, టౌన్ సీఐ ఆంజనేయులు, టౌన్ ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, రామాంజనేయులు పాల్గొన్నారు.

మునగాల:రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం మండలకేంద్రంలోని విత్తన ఎరువుల దుకాణాలను ఎస్ఐ లోకేష్‌తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సు వున్న దుకాణాల్లోనే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. విత్తనాలు కొనే సమయంలో రైతులు షాపు యజమానుల నుంచి రశీదులు తీసుకోవాలని కోరారు.కనకదుర్గా ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్,ఆదిత్య ఫర్టిలైజర్ దుకాణాల్లో విత్తనాలు,ఎరువల స్టాక్ రిజిస్టర్ ఇన్‌వాయిస్‌లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కనకదుర్గా ట్రేడర్స్ నిర్వాహకులు చలసాని ప్రసాద్, రఘు పాల్గొన్నారు.



శానంపూడి అంకిరెడ్డి 25వ వర్ధంతి


నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన శానంపూడి అంకిరెడ్డి 25వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అంకిరెడ్డి కుమారుడు స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి తన తండ్రి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తనతండ్రి ఎప్పుడూ ప్రజలకు మేలుచేయాలని కోరుకునేవాడని ఆయన ఆశయాలు సాధించేందుకు రాజకీయాలలోకి వచ్చానన్నారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, గుండా బ్రహ్మారెడ్డి,మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య,హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కడియం వెంకట్‌రెడ్డి, చింతలపాలెం,హుజూర్‌నగర్ జెడ్పీటీసీలు చింతారెడ్డి సైదిరెడ్డి,కొప్పుల సైదిరెడ్డి,సర్పంచ్ సుదర్శన్,రఘునాథపాలెం మసీద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్‌ఖాన్, పాల్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

రానున్న వానాకాలం పంటల కోసం రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తారని, అట్టి విత్తనాల్లో నకిలీ విత్తనాల విక్రయాలు కూడా ఈ ప్రాంతంలో జోరందుకుంటాయని వాటిని అరికట్టేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అధికారులకు విజ్ఞప్తి చేశారు.బుధవారం ఆయన నేరేడుచర్ల మండలంలోని గంటవారిగూడెం గ్రామంలో జరిగిన రైతుసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉన్న టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం, అనుమానిత ప్రదేశాల్లోఅనగా కృష్ణపట్టే ఏరియాలో, ఆంధ్రా ప్రాంతం నుంచి నకిలీ విత్తనాలు వచ్చే అవకాశ ఉన్నందున అరికట్టేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా బట్ట సంచులలో నకిలీ విత్తనాలు గతంలో వచ్చాయని, వాటి పట్ల రైతులుఅప్రమత్తంగా



ఉండాలని, వ్యవసాయా అధికారులు ఇచ్చే సలహాలు రైతులు పాటించాలని, కొంతమంది లైసెన్స్ లేని వారు కూడా విత్తనాలు విక్రయిస్తున్నారని, ఇతరుల లైసెన్సులతో విత్తనాలు విక్రయించే వారి షాపులు సీజ్ చేయాలని గతంలో నేరేడుచర్లలో ఒక ఫర్టిలైజర్ షాప్ లో తెచ్చిన వరి వంగడాలు మొలవకుండా పోయాయని, సీపీఐరైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేసే రైతులకు పరిహారం ఇచ్చారని గుర్తు చేశారు.ఆయన వెంట రైతు సంఘంమండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, వ్యవసాయకార్మికసంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావులసత్యం, రైతులు దామరచర్ల సైదులు, యల్లబోయిన నర్సయ్య ఉన్నారు.

అనునిత్యం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
గురువారం 18 మే 2022



సమాజ సేవకు గుర్తింపుగా అవార్డు



నవతెలంగాణ- ఆలేరురూరల్

సమాజ సేవకు గుర్తింపుగా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన గుర్రాల బాలకృష్ణకు బుధవారం రవీంద్ర భారతిలో అవార్డు అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ , మన స్నేహం ఫౌండేషన్ వికలాంగుల హక్కుల పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో అవార్డు రావడం సంతోషకరమన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

నవతెలంగాణ- ఆలేరురూరల్



మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ వంగాల శ్రీశైలం బుధవారం పరిశీలించారు .ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. డబ్బులు సమయానికి పడుతున్నాయా అని కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్ , కూలీలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు

- కంప చెట్లను తొలగించని వైనం
- నిత్యం ప్రమాదాలు జరుగుతున్న పట్టింపు లేదు
- సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్



మూలమలుపులు ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆలేరు మండలానికి ప్రయాణం చేయాలంటే వాహనదారులు జంకుతున్నారు. నిత్యం ఆలేరు మండలానికి చుట్టుపక్కల ఉండే గ్రామాలు అయినటువంటి అమ్మనబోలు, మాటూరు, శర్బనాపురం, ఇక్కుర్తి ,దిలావర్పూర్ ,మంతపురి ఆలేరు మండలానికి నిత్యం వేలాది వాహనాలు ప్రయాణం చేస్తూ ఉంటాయి. మండలానికి రావాలంటే సుమారు పది మూలమలుపులు ఉన్నాయి. మూలమలుపు సరే కంపచెట్లతో రోడ్డు బ్లాకు కావడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో ఏడు కిలోమీటర్లు 78 లక్షలతో కొత్త తారు రోడ్డు వేశారు. కానీ రోడ్డు పక్కన ఉన్న కంపచెట్లను కొట్టడం మరిచారు .అవి రోడ్డుకు అనడంతో ఎదురెదురుగా బండ్లు ఢీ కొట్టుతున్నాయి. వాహనం అధిక వేగంగా ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి .రోడ్డు వేశారు కానీ స్పీడ్ బ్రేకర్లు వేయడం మరిచారు .మూలమలుపు దగ్గర సూచిక బోర్డు నాటడం కూడా మార్చారు. కొత్తవారు అయితే కంపచెట్లు అడ్డు ఉండడంతో బండి స్పీడ్ గా ఉండగా ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీ కొట్టి కాళ్ల చేతులు విరుగుతున్నాయి. దానికి తోడు ఇటీవల ప్రాణాలు కూడా కోల్పోయారు.

అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి

కారే రాజు సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి శర్బనాపురం

ఆర్అండ్‌బీ అధికారులు ఈ సమస్యపై చొరవ తీసుకొని పరిష్కరించాలి లేకుంటే గ్రామాలలో ఉండే ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీ సిబ్బంది చేత కంప చెట్లను కొట్టించాలి వాహనదారుల ప్రాణాలు కాపాడాలి.

నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి

సుధగాని సత్తరాజయ్య వాహనదారుడు శర్బనాపురం

శర్బనాపురం నుండి ఆలేరుకు వెళ్లే మార్గమధ్యంలో ఇక్కుర్తి చెరువు కట్ట సమీపంలో కంప చెట్లు ఏపుగా పెరగడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కట్టమీద చెట్లు ఉండడంతో కట్ట దిగాలంటే భయం ఎదురుగా వచ్చే వాహనం కనపడక ఇటీవల యాక్సిడెంట్ అయింది. చెరువు కట్ట సమీపంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేసి కంప చెట్లను తొలగించాలి.

ఎమ్మెల్యే కిశోర్ కుమార్ హ్యాట్రిక్ గెలుపునకు కృషి చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్



తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అభివృద్ధి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ హ్యాట్రిక్ గెలుపునకు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ కోరారు. మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో బుధవారం గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 21వ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వందమంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించామని, ఆ ఇన్‌చార్జిలు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పింఛన్లు గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించాలని వారికి ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ మండల స్థాయి నాయకుల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లోతుకుంట స్వామి, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, మాజీ సర్పంచ్ బత్తిని హన్మంతు, ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నెబోయిన మత్స్యగిరి, పైళ్ల రమేష్, లోతుకుంట గిరి, పొన్నెబొయిన నర్సయ్య, పొన్నెబోయిన జనార్ధన్, లోతుకుంట దేగయ్య, అప్పం జలంధర్, వల్లందాస్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని దీక్ష



నవతెలంగాణ-మోత్కూర్

బిక్కేరు వాగులో చెక్ డ్యాం నిర్మిస్తామని తొమ్మిదేళ్ల క్రితం మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామస్తులు బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ తొమ్మిదేళ్ల క్రితం కొండగడప గ్రామానికి వచ్చిన సందర్భంగా కొండగడప గ్రామం నుంచి ప్రవహిస్తున్న బిక్కేరు వాగుపై చెక్ డ్యాం నిర్మిస్తే భూగర్భ జలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని చెప్పి చెక్ డ్యాం నిర్మిస్తామని హామీ ఇచ్చారని, తొమ్మిదేళ్లవుతున్నా నేటికీ ఆ హామీ నెరవేర్చలేదని, అధికారులు గాని, స్థానిక ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదన్నారు.గ్రామస్తుల నిరాహార దీక్షా శిబిరాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకుడు అవిశెట్టి అవిలిమల్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, సీపీఐ గ్రామశాఖ అధ్యక్షుడు తొంట తిరుపయ్య, నాయకులు మెంట సురేష్, కొప్పుల కరుణాకర్ రెడ్డి, అన్నెపు వెంకన్న, తొట్ల యాదగిరి, బందెల రవి, ఉయ్యాల అంజయ్య, బుర్ర యాదయ్య తదితరులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొప్పుల శ్రీధర్ రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి మల్లమ్మయాదయ్య, పసునూరి వెంకటరెడ్డి, కొమ్ము రాములు, నోముల రమేష్, పొన్నగాని యాదగిరి, లెంకల ఐలుమల్లు, లెంకల యాదగిరి, బోడ చంద్రయ్య, గజ్జెల్లి మహేష్, దొంతరబోయిన భారతమ్మ, పూలమ్మ, ఎల్లమ్మ, తొంట గిరిబాబు, గోలి బిక్షం, శ్రీశైలం, ముత్తయ్య, ఉప్పలయ్య, నరేష్, యాదయ్య, ఎల్లప్ప, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.


కనకదుర్గ దేవి 8వ వార్షికోత్సవానికి ఏర్పాట్లు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



శ్రీ కనకదుర్గాదేవి 8 వార్షికోత్సవం , దుర్గా మల్లేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం , పురస్కరించుకొని, మండల కేంద్రంలో బుధవారం ఆలయ ప్రాంగణంలో పట్టణ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు సమీక్షించారు. అమ్మవారి చిత్రాలను ఆలయం చుట్టూ సుందరంగా, వివిధ రకాల రంగులతో తీర్చిదిద్దుతున్నారు. నాలుగు రోజులపాటు నిర్వహించే వార్షికోత్సవం కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయి. 28వ తేదీ ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు గణపతి పూజ , పుణ్యావచనం, రిత్విక వరణం, అమ్మవారిక అభిషేకములు, కలశస్థాపన , అర్చన , తీర్థ ప్రసాద వితరణ ,సాయంత్రం 6 గంటలకు అర్చన , తీర్థ ప్రసాద వితరణ, 28వ తేదీ సోమవారం ఉదయం 7 గంటలకు నిత్య పూజ, పారాయణం, అమ్మవారి హెూమం, సాయంత్రం నాలుగు 35 నిమిషాలకు శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ కనకదుర్గాదేవి, మల్లీశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం, నిత్య పూజ, తీర్థ ప్రసాద వితరణ, మంగళవారం ఉదయం నిత్య పూజ, తీర్థ ప్రసాద వితరణ, ఉదయం 8 గంటల నుండి అమ్మవారికి బోనాలు సమర్పించుట, 31వ తేదీ బుధవారం రోజు బంధుమిత్రులతో వనభోజనాలు , చెట్ల కిందికి వెళ్ళుట జరుగుతుంది.

మూడు వేల మీటర్ల పరుగుపందంలో గోల్డ్ మెడల్



నవతెలంగాణ - భువనగిరి

సౌత్ కొరియాలో నిర్వహించిన క్రీడా పోటీలలో భువనగిరి హనుమాన్ వాడకు చెందిన అంబోజు అనిల్ కుమార్ 3000 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించారు. మూడు రోజుల క్రితం ఎనిమిది వందల మీటర్ల పరుగు పందేంలో కాంస్య పథకాన్ని సాధించారు. ప్రస్తుతం పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. క్రీడలలో ఆసక్తి ఉన్న అంబోజు అనిల్ కుమార్ విద్యార్థి దశ నుండి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక పథకాలు సాధించారు. పోలీస్ శాఖలో చేరిన తర్వాత పోలీస్ శాఖలో నిర్వహించిన పలు పరుగు పందేలలో ప్రశంస పథకాలు, గోల్డ్ మెడలు,రజత,కాంస్య పథకాలు సాదించారు. దీంతో మన దేశం నుండి సౌత్ కొరియా పరుగు పందెంలో పాల్గొనడానికి అవకాశం కల్పించారు. పోలీసు శాఖ పెట్టుకున్న ఆశలను అతను నిజం చేశారు.

అభినందనలు: వివిధ పరుగు పందాలలో బంగారు, కాంస్య పథకాలు సాధించిన అంబోజు అనిల్ కు రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, వైఎల్ఎన్ఎస్ బ్యాంకు వైస్ చైర్మన్ కొలుపుల వివేకానంద అభినందనలు తెలిపారు.

సమస్యలను పరిష్కరించాలని రేషన్‌డీలర్ల వినతి

నవతెలంగాణ -భువనగిరి



రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ తెలంగాణ వచ్చి తొమ్మిదేండ్లు అయినా ఇంతవరకు రేషన్ డీలర్ల సమస్యలు పట్టించుకున్న నాధుడే లేడని, ముఖ్యమంత్రి సిద్దిపేట బహిరంగ సభలో గాని అనేకమార్లు రేషన్ డీలర్ భవిష్యత్తు బంగారు భవిష్యత్తు చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. రేషన్ డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని కోరారు. జూన్ 5వ తేదీ వరకు సమస్యలు పరిష్కరించిన యెడల సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మన్నే యాదగిరి, భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్ , మండల రేషన్ డీలర్ల మెంబర్ నోముల ఆంజనేయులు, గుండాల యుగేందర్, ఉడుత రమేష్, పిట్టల అశోక్ , శేఖర్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ వాహనాలను జాగ్రత్తగా పార్కింగ్ చేసి దొంగల బారి నుండి వాహనాలను కాపాడుకోవాలని ఆలేరు ఎస్ఐ వెంకట శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలం కావడంతో ప్రజలు తమ ఇండ్లపైన ఆరుబయట నిద్రిస్తుండడంతో చోరీ చేయడానికి అవకాశముందని పేర్కొన్నారు. మహిళలు బంగారం ఒంటిమీద ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలకు సంబంధించిన తాళం చెవులను బండికి పెట్టి మర్చిపోకూడదన్నారు .రోడ్డుమీద ఒంటరిగా మహిళలు బయలుదేరేటప్పుడు జాగ్రత్త వడాలని పేర్కొన్నారు .

పీఎస్ అధ్యయన వేదిక అధ్వర్యంలో 19న చర్చా గోష్ఠి

- అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ కల్లూరి మల్లేశం

నవతెలంగాణ - భువనగిరి

పీఎస్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 'కేంద్ర ప్రభుత్వం పాఠ్యాంశం నుండి డార్విన్ జీవ పరిణామక్రమ సిద్ధాంతం తొలగించడంపై ఈ నెల19న పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ భవన్‌లో సాయంత్రం నాలుగు గంటలకు చర్చా గోష్ఠి కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆవేదిక జిల్లా కన్వీనర్ కల్లూరి మల్లేశం బుధవారం ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజ్ఞాన దర్శిని అధ్యక్షులు రమేష్ (జేవివి) హాజరుకానున్నట్టు తెలిపారు. మేధావులు,రచయితలు,కవులు, కళాకారులు, అభ్యుదయ వాదులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.



గడ్డి లోడుతో వెళ్తున్న డీసీఎం దగ్ధం

నవతెలంగాణ- వలిగొండ రూరల్

విద్యుత్ వైర్లు తగలడంతో గడ్డిమోపుల లోడ్‌తో వెళుతున్న డీసీఎం దగ్ధమైన సంఘటన బుధవారం ఉదయం మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో జరిగింది. వలిగొండ మండల కేంద్రానికి చెందిన గోగు శేఖర్ డీసీఎంలో యాట సత్తయ్యకు చెందిన గడ్డిమోపులను తరలించే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి డీసీఎం దగ్ధమైంది. సుమారు పది లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్టు బాధితులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ -ఆలేరు రూరల్

నేడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మహిళా సంఘాలకు సంబంధించి వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆలేరు శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరవుతున్నారని స్థానిక ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు బుధవారం ఒక ప్రకటన లోతెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



గ్రామంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలి

- వడపర్తి సర్పంచ్ కృష్ణారెడ్డి

నవ తెలంగాణ భువనగిరి రూరల్

భువనగిరి మండలం లోని వడపర్తి గ్రామంలో గ్రామ సర్పంచి ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఒక్క పౌరులు చదువుకోవాలని ఉద్దేశంతో డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్ భువనగిరి ఎస్ గణేష్ సహకారంతో ప్రతి ఇంటికి తిరుగుతూ ఓ పలక, పుస్తకము అందజేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరు చదువుకొని గ్రామాన్ని అక్షరాస్యత గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మమత, వి నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి , ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి రూ.30 వేల విరాళం

ఆలేరురూరల్:మండలంలోని చాడ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ హాజరై నూతన ఆలయ నిర్మాణం కోసం రూ. 30 వేల రూపాయలు విరాళంగా కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు . అనంతరం శాల తో వారిని ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లేష్ ,వెంకటరెడ్డి ,నరసింహ, రమేష్, మల్లయ్య ,రమేష్ ,కోటేష్ ,వెంకన్న ,అంజయ్య, ఐలయ్య ,శ్రీనివాస్ ,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణంలో భూకబ్జాల పర్వం



నవ తెలంగాణ -ఆలేరు టౌన్

అలేరు పట్టణంలో భూకబ్జల సర్వం సర్వ స్థాయికి చేరింది. భూ కబ్జాలకు ఆలేరు పట్టణం అడ్డాగా మారింది.కబ్జా కోరులకు ఉన్నత అధికారుల నుండి, ఎలాంటి భయం భక్తి లేకుండా పోయింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో దాదాపు 15 నుండి 20 గుంటల స్థలాన్ని భు ఆక్రమార్కులు భూమి ఆక్రమించుకొని ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రి సిమెంట్ పోల్స్ పాతారు. భు ఆక్రమణ గురించి ప్రజల నుండి నిరసనలు వెల్లువెత్తడంతో , తాసిల్దార్ రామకృష్ణ ఆదేశాల తో ఖడీలు రెవిన్యూ సిబ్బంది తొలగించారు. మరొకరు ఇంటి బేస్ మిట్నే నిర్మించారని చర్చ జరుగుతుంది . భూ అక్రమార్కులు ప్రభుత్వ స్థలం కనబడితే చాలు కబ్జా చేస్తున్నారు. పట్టణంలో అడుగడుగునా ప్రభుత్వ భూమి కబ్జా గురవుతుంటే, ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని, సాధారణ ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో అనేకసార్లు ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నప్పుడు నవతెలంగాణ దినపత్రిక కథనాలు ప్రచురించి భు ఆక్రమార్కుల నుండి పరిరక్షించిన సంగతిని ప్రజలు చర్చించుకుంటున్నారు.పార్టీ పదవులను, ప్రజా ప్రతినిధులను అడ్డం పెట్టుకొని భూ అక్రమార్కులకు, అడ్డు అదుపు లేకుండా పోయిందని పట్టణ ప్రజల విమర్శిస్తున్నారు. . ప్రభుత్వ స్థలంలో అధికార పార్టీకి చెందిన వ్యక్తి ఇంటినే నిర్మించాడని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలు కబ్జా కుర్ల పరం కాకుండా, ప్రభుత్వ స్థలాలపై నిఘా పెట్టి భూములు పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



భూ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు

తహసీల్దార్ రామకృష్ణ

ఆలేరు పట్టణంలో, మండలంలోని గ్రామాలలో, ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది కబ్జాకా ఊర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలం సమీపంలో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవగా సిమెంట్ పోల్స్ ను రెవిన్యూ సిబ్బందిచే తొలగించారు. ఇటీవల ప్రభుత్వ స్థలాలపై కబ్జాదారుల కన్ను పడిందని, ప్రభుత్వ స్థలాలు కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా భూ కబ్జాకు పాల్పడినట్లయితే రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ-మోత్కూర్



ఎండల తీవ్రత పెరిగినందున ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుంచే ఎండల తీవ్రత పెరుగుతుందని, కూలీలు ఉదయం నుంచే పని చేస్తున్నందున పని ప్రదేశంలో నీడ, తాగునీరు, వడదెబ్బకు గురికాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. యూపీఏ ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని, ప్రతి ఏటా బడ్జెట్లో నిధుల కేటాయింపులు భారీగా తగ్గిస్తుందని, తద్వారా కూలీల పొట్ట కొడుతుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుని కూలీలకు గిట్టుబాటు కూలీ ఇవ్వడం లేదని, చెల్లింపులు కూడా నెలల తరబడి చేయకపోవడంతో కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్రం తెచ్చిన నూతన నిబంధనలతో ఉదయం, సాయంత్రం రెండుసార్లు కూలీల ఫోటోలు అప్ లోడ్ చేస్తేనే కూలీలకు రోజువారీ పూర్తి కూలీ అందుతుందని, దీంతో కూలీలు సాయంత్రం వరకు పని ప్రదేశాల్లో ఉండాల్సి వస్తుందని, ఎండల తీవ్రత, వడగాలులతో కూలీలు వడదెబ్బకు గురై మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో ఉదయం 6 నుంచి 10 గంటల వరకు పని చేయించి పూర్తి కూలీతో పాటు వేసవిలో చెల్లించే 20శాతం అదనపు కూలీ కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య చింతకింది సోమరాజు ఆయన వెంట ఉన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ -మోత్కూర్

మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొంపెల్లి నర్సయ్య(92) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ కాలం నుంచి ఆయన పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారని, నర్సయ్య సేవలు మరువలేనివని కొనియాడారు. కుటుంబ సభ్యులను పరామర్శించి గ్రామశాఖ తరపున రూ. 6 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ ముక్కాముల వీరయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంతటి వెంకటయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, ముక్కముల గంగుమల్లు, కందికట్ల గణేష్, ముక్కర్ల మహేష్, నర్సిహ్మా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ -తుర్కపల్లి

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని నిరుపేద దళిత కుటుంబానికి గోపిరాజు అతని భార్య ఇటీవల ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాదులోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. వైద్య ఖర్చుల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ రూ.5000 ఆర్థిక సహాయాన్ని గోపిరాజుకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి నిరుపేద దళిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి :సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నల్లగొండ



ఐకేపీ, వీఓఏల సమస్యలను పరిష్కరించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించలని సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండల సమాఖ్య ఆఫీసు ముందు వీవోఏల 31వ రోజు సమ్మెలో ఆయన పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వెంటనే ప్రభుత్వం స్పందించి యూనియన్లతో చర్చలు జరిపి వారి డిమాండ్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బోల్లెద్దు నాగయ్య, వీవోఏల సంఘం జిల్లా నాయకురాలు మంత్రాల మంగమ్మ, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత, సునీత, రుమాణ సామ్రాజ్యం, రమణ, స్రవంతి, రుమాన, సువర్ణ, జయమ్మ ,రాణి, జయమ్మ, అశ్విని, రేణుక, కాసింబి, అన్నపూర్ణ, విజయ, పార్వతి, లక్ష్మి, పుష్ప, వసుమతి, నాగరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

నవతెలంగాణ-నల్లగొండ



జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దశదినోత్సవాల సందర్భంగా వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి అవార్డులను అందజేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం మున్సిపల్ సమావేశం మందిరం మున్సిపల్‌శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు వార్డ్, టౌన్ పరిధిలో శానిటేషన్, వాటర్ సప్లయ్, స్ట్రీట్ లైటింగ్‌లలో ఉత్తమ సేవలందించిన వారికి, క్రమంగా తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించిన వారికి ఉత్తమ సమభావన సంఘాలకు, ఉత్తమ వీధి వ్యాపారులకు, ఉత్తమ మిద్దె తోటలు నిర్వహించినవారికి, ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి, డీఆర్‌సీసీ నిర్వహణ చేసిన వారికి అవార్డులను అందజేయన్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా నర్సరీ, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహించేవారికి, ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలలో మొక్కల పెంపకం సక్రమంగా చేసినవారికి, ఉత్తమ స్లమ్ లెవెల్ ఫెడరేషన్స్‌కు, ఉత్తమ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు, ఉత్తమ బ్యాంకర్లకు, సమభవన సంఘాలచే తయారు చేయబడిన ఉత్పత్తులకు అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో ఏఎంసి ముసాద్ అహ్మద్, ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, వార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ఆర్టీసీ డిపో పరిధిలోని బస్ స్టేషన్‌లలో నిర్వహిస్తున్న వివిధ స్టాల్స్‌లలో అధిక ధరలకు విగ్రహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం నిర్వాహకులతో డిపో మేనేజర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాల్స్‌లో అధిక ధరలకు వస్తువులు విక్రయించరాదని అన్నారు. నాణ్యమైన వస్తువులు నిర్ణీత ధరలకే ప్రయాణీకులకు విక్రయించాలని, తిను బండారాల విషయంలో పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, స్టాల్స్ యజమానులు పాల్గొన్నారు.

మనఊరు- మనబడిపై సమీక్ష

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి మనబడి కార్యక్రమం పై జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి పనుల పురోగతిపై సమాచారం తీసుకుని పనులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. 30 లక్షల నుండి కోటి రూపాయల వరకు టెండర్స్ ఫైనల్ కాని స్కూల్స్ లో కూడా ఎస్ఎంసి లకు పనులు అప్పగించి, త్వరిత గతిన పనులు పూర్తి చేయాలన్నారు. మే 31వ తేదీ వరకు అన్ని స్కూల్స్‌లో పనులు పూర్తి చేయాలని కోరారు. టెక్నికల్ సమస్యలను వెంటనే గుర్తించి ఎం బి లను త్వరగా రికార్డ్ చేసి పేమెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి ప్రశాంత్ రెడ్డి , సెక్టోరల్ అధికారిని ఆండాళ్ళు, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ లక్ష్మణ్ , వివిధ ఏజెన్సీల ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఇంజనీర్లు టి సి ఎస్ డి ఆర్ పి ప్రకాష్ , మన ఊరు మనబడి ఏజెన్సీ కార్య నిర్వాహకులు, సహాయ కార్య నిర్వాహక ఇంజనీర్లు, టెక్నికల్ పర్సన్ నరహరి పాల్గొన్నారు.

తెలంగాణలో మాదే అధికారం

- వచ్చేది విద్యార్థులు, రైతుల ప్రభుత్వం
- కర్ణాటక ఫలితాలతో కెసిఆర్ కు భయం పట్టుకుంది
- పొంగులేటి, ఈటల సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటారు
- సోషల్ మీడియాలో దుష్ప్రచారం తగదు
- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



కర్ణాటకలో ఎన్నికల మాదిరిగానే తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ కు ఆదరణ ఉందని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కడతారని పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ ను ప్రారంభించేందుకు వచ్చినా ఆయన ప్రారంభం అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది విద్యార్థులు, రైతుల ప్రభుత్వమే అన్నారు. ఇంటర్ పేపర్ల వాల్యుయేషన్ కూడా సరిగ్గా చేయించలేని ప్రభుత్వం అవసరమా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన చతిస్ గడ్ లో 2960 రూపాయలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ఉంటే ఇక్కడ మాత్రం అధికారులు, మిల్లర్లు గుమ్మకై 1300 నుండి 1400 ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. కర్ణాటక ఫలితాలను చూసి కేసిఆర్ కు భయం పట్టుకుందని అందులో భాగంగానే గత 20వ తేదీన మీటింగ్ పెట్టిన కెసిఆర్ ఇప్పుడు మళ్లీ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మూడుసార్లు పార్టీ మారాడని అతని గురించి తానేమి మాట్లాడతానని అన్నారు. నల్లగొండ సల్లంగుండాలే.. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎవరు ఏ పదవిలో ఉన్న వారిని నల్లగొండకు పిలిపించుకొని పనులన్నీ పూర్తి చేపిస్తానని హామీ ఇచ్చారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ సీనియర్లే లక్ష్యంగా దుష్ప్రచారం చేయడం జరుగుతుందని దీనికి బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవడం సరైనదే అన్నారు. సీనియర్ నేత, మాజీ మంత్రి ఎంపీ ఉత్తమ కుమార్ రెడ్డికి వ్యతిరేకంగా ట్రోలింగ్ చేయడం బాధాకరమన్నారు. పార్టీ నాయకులు అంతా ఐక్యంగా పనిచేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఈటల, పొంగులేటిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని సరైన సమయంలో వారు సరైన నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, దైద రవీందర్, బత్తుల ఉషయ్య, భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు జూలకంటి ధనలక్ష్మి శీను, సమత్ ఖలీల్ ఇంతియాజ్, సైదిరెడ్డి, నాగరాజు, మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అక్కడ మైనింగ్ జరగనివ్వను...

కనగల్ మండలం ధర్వేశిపురం లో పర్యటించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి పత్రిక విలేకరులతో మాట్లాడారు. నల్లగొండ, మునుగోడు మండల శివారులలో గూడూపురు గ్రామం దగ్గరలో అక్రమంగా ఖమ్మం కు చెందిన బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యుడికి మైనింగ్ అప్పగించారని దీంతో ఆ ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుందని ఆవేదన చెందారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ట్రాయల్ రన్ మొదలైందని నెల, రెండు నెలల్లో కాలువలు పూర్తవుతాయని దీంతో గంగ దేవుని చెరువుతోపాటు పెద్దదేవులపల్లి ఇలా దాదాపు 100 చెరువులతో లక్ష ఎకరాలకు నీళ్ల అందుతాయని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుండి కొట్లాడితే ప్రాజెక్టు ఇప్పటికి పూర్తవుతుందని తెలిపారు. కాలువలు పూర్తయితే గంగ దేవుని చెరువు నిండుతుందని అయితే ఆ ప్రాంతంలో టిఆర్ఎస్ దొంగలు మైనింగ్ కు అనుమతి ఇచ్చారని ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్, చీఫ్ సెక్రటరీ తో మాట్లాడానని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో అక్కడ గ్రానైట్ మైనింగ్ జరగనివ్వనని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మైనింగ్ వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతాయని, చుట్టుపక్కల ప్రజలు సమస్యలు ఎదుర్కొంటారని విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేకు తెలియజేసేందుకు గ్రామస్తులు వెళితే సరైన రీతిలో స్పందించకపోవడం విచారకరమన్నారు.

కంటి వెలుగు శిబిరంలో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణం 38 వ వార్డ్ చర్చి రోడ్ లో సెయింట్ మేరీ స్కూల్ లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు శిబిరం,పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రోజు శిబిరంలో ఎంతమందికి కంటి పరీక్షలు చేస్తున్నారు, రీడింగ్ అద్దాలు, ప్రిస్క్రిప్షన్ అద్దాల పంపిణి పై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ నివారణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని వైద్యులకు సూచించారు. మే 10 నుండి 19 వరకు నిర్వహించనున్న శిబిరం కు సరాసరి ప్రతి రోజు 142 మంది పరీక్షలకు వస్తున్నట్లు వైద్యాధికారి డా.లక్ష్మి ప్రసన్న వివరించారు. గామంలో 18 ఏళ్ళు పైబడిన వారందరు కంటి పరీక్షలు చేసుకునేలా ఏ.యన్.ఎం లు, ఆశా,అంగన్ వాడి వర్కర్లు అవగాహన కలిగించాలన్నారు. అనంతరం పట్టణం లో మున్సిపాలిటీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు.నర్సరీ ఫెన్సింగ్,గేట్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు.చనిపోయిన మొక్కల స్థానం లో కొత్త మొక్కలు పెంచాలని,హరిత హరం లో నాటేందుకు నర్సరీ అభివృద్ధి పరచి మొక్కలు ఎండిపోకుండా నీరందించాలన్నారు. కలెక్టర్ వెంట డిప్యూటీ డి.యం.హెచ్ ఓ డా. రవి, డా.లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ పాల్గొన్నారు

ఎడ్ల బండి ఎక్కి వ్యక్తి మృతి

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో ఎడ్ల బండి ఎక్కి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సామ జీవయ్య (63) మంగళవారం రాత్రి వ్యవసాయ పనులకు వెళ్లి వస్తుండగా తన వెనుక నుండి వస్తున్న ఎడ్ల బండి ఒక్కసారిగా ఎద్దులు బెదిరి ముందల నడుస్తున్న జీవయ్యపై నుండి వెళ్లాయి. అది గమనించిన గ్రామస్తులు వెంటనే ఆ వ్యక్తిని మిర్యాలగూడలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

పలువురు నాయకుల సంతాపం

సామ జీవయ్య మృతి విషయం తెలుసుకున్న మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య తోపుచర్ల గ్రామానికి చేరుకొని ఆయన మృత దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ యాదయ్య, పిఎసిఎస్ చైర్మెన్ జేరిపోతుల రాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు షేక్ రసూల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గుండ్రెడ్డి గోపాల్‌రెడ్డి, ఎర్రెడ్ల అంజిరెడ్డి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ముళ్లగిరి కాంతయ్య, చింతమళ్ళ ఆనంద్ కుమార్, బొప్పని నాగేష్, రేగటి రవీందర్‌రెడ్డి, కృపయా, పుట్టల శ్రీను, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, బొప్పని లక్ష్మయ్య పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల పనితీరుపై పరిశీలన

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

స్వయం సహాయక మహిళా సంఘాల పని తీరుపై ఎన్ ఐ ఆర్ డి బరోడా బ్యాంక్ బృందం బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూడాలని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సంఘాల అభివృద్ధి కార్యక్రమాల గురించి వారికి వివరించారు. జిల్లాలో ఉన్న మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం పనిచేస్తున్నాయని , పనిచేసిన విధానము అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డిఆర్డీఓ నాగిరెడ్డి, అడిషనల్ ఫీడి జోజప్ప సిబ్బంది పాల్గొన్నారు.

జీలుగు విత్తనాలు సబ్సిడీపై సరఫరా

నవతెలంగాణ-చిట్యాలటౌన్

వానాకాలానికి సంబంధించి నేలను సారవంతం చేయడానికి ఉపయోగించే పచ్చి రొట్టె ఎరువులు అయిన జీలుగా, జనుము విత్తనాలు చిట్యాల మండలంలోని రైతులకు సబ్సిడీపై సరఫరా చేయుటకు సింగిల్ విండో ఆఫీస్, చిట్యాలలో సిద్ధంగా ఉన్నాయని చిట్యాల మండల వ్యవసాయ అధికారి గిరిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో సింగిల్ విండో ఆఫీస్, సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు తమ తమ పరిధిలోని రైతు వేదికలలో ఉన్న ఏఈఓలను సంప్రదించాలని పేర్కొన్నారు.

సీఎం కప్ టోర్నమెంట్ బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల15 నుండి 17వ తేదీ వరకు నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ టోర్నీ 2023 క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం నాంపల్లి మండల క్రీడల కన్వీనర్, ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి, తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శేషు కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మున్సిపాలిటీ 10వ వార్డ్‌కు చెందిన దాసరి వెంకులు దశదినకర్మకు కుటుంబానికి రూ.5వేలు, ఏడవ వార్డులో జిట్ట లింగమ్మ బుధవారం వడదెబ్బతో మరణించగా ఆమె కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, తాండూరు చంద్రం కొసనం అశోక్, జిట్ట బిక్షం, జిట్ట రవి, రాములుపాల్గొన్నారు.



బియ్యం పంపిణీ

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

ఇటీవల ఆలేరు పట్టణ లోని బీసీ కాలనీలో అంగిడి యాదగిరి, భవనం పద్మ అనారోగ్యంతో మృతి చెందగా వీరి కుటుంబాలకు బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో మృతుల కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం ఆ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఏజాస్, వెంకట్ రెడ్డి, విక్రమ్, లోకేష్, ఆంజనేయులు, నాగరాజు, జావీద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

26 వరకు పది సప్లిమెంటరీ ఫీజు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలవ్యాప్తంగా పదవ తరగతిలో ఫెయిలైన విద్యార్థిని, విద్యార్థులు జూన్‌లో జరగనున్న పదవ తరగతి సప్లమెంటరీ పరీక్ష రుసుమును ఈనెల 26 లోపు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలని ఎంఈఓ నకిరేకంటి రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రూ.50 అపరాధ రుసుంతో పరీక్షకు రెండు రోజుల ముందు వరకు ప్రధానోపాధ్యాయులకు చెల్లించి హాల్‌టికెట్ పొందవచ్చని, ఒకటి నుంచి మూడు సబ్జెక్టుల వరకు రూ.110, నాలుగు నుంచి ఆరు సబ్జెక్టుల వరకు రూ.125 చెల్లించాలని పేర్కొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తిమృతదేహం లభ్యం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

హుజూర్‌నగర్ మండలం సీతారామాపురం గ్రామ రెవెన్యూలో వేములూరి వాగులో ఈరోజు ఉదయం 8 గంటలప్పుడు ఒక గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం చేపల వేటకు వెళ్లిన గంటసాల రామాంజనేయులు ఊరుకొండ పెద్దవెంకన్నలకు కనిపించింది. విషయాన్ని వారు గ్రామసర్పంచ్ సైదేశ్వరరావుకు తెలియజేశారు. మృతుని వయస్సు (40) ఉండొచ్చు.ఎత్తు 5 ఫీట్లు ఉంటుంది.మృతుడు చూడడానికి భిక్షగానిలా కనిపిస్తున్నాడు.సర్పంచ్ ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకట్‌రెడ్డి కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని గుర్తు పడితే వివరాలు చెప్పాలని తెలిపారు.

వాయిదా పడ్డ అడ్డలూరు అవిశ్వాస సమావేశం

నవతెలంగాణ-కోదాడ రూరల్

మండల పరిధిలోని పులిచింతల పునరావాస కేంద్రం అడ్లూరు గ్రామంలో ఆర్డీవో కిషోర్ కుమార్ అనారోగ్యానికి గురై సమావేశానికి రాకపోవడంతో అవిశ్వాస సమావేశం బుధవారం వాయిదా పడిందని ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.అడ్లూరు గ్రామ సర్పంచ్ అంబడిపూడి స్వరాజ్యం ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో ఉపసర్పంచ్‌గా ఉన్న లచ్చిరెడ్డి ఇన్‌చార్జి సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. కొంతమంది వార్డు సభ్యులు ఆయన్ను వ్యతిరేకించి 15 రోజుల కింద ఆర్డీఓను కలిశారు.దీంతో వార్డు సభ్యులతో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని తెలియజేశారు.కానీ ఆర్డీవో కిషోర్‌కుమార్ అనారోగ్యానికి గురి కావడంతో అవిశ్వాస సమావేశానికి రాకపోవడంతో వాయిదా పడింది.

కొనసాగుతున్న దీక్ష

ఆలేరు టౌన్:నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో నిలిచిపోయిన రైల్వే అండర్ పాస్ ను పూర్తి చేయాలని కోరుతూ, బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం 48వ రోజు కొనసాగింది. జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య, సీనియర్ నాయకులు కటకం నందం, పత్తి రాములు కు పూలమాలలకు బదులు నల్ల కండువాలు వేసి దీక్ష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, అండర్ పాస్ సాధన కమిటీ కన్వీనర్ బందెల సుభాష్ ,కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి కటకం రాజు, కార్యదర్శి కుడికాల మురళి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

ఆలేరుటౌన్ : గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగ భద్రత లేకపోవడం ప్రభుత్వ ఇలాంటి బెదిరింపు దిగటం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని ఎడనాడి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

మండల స్థాయిలో క్రీడల్లో 2744 మంది క్రీడాకారులు



- మండల స్థాయిలో గెలుపొందిన వారి జిల్లా స్థాయికి ఎంపిక

నవతెలంగాణ- భువనగిరిరూరల్

సీఎం కప్ టోర్నమెంట్ మండల స్థాయి క్రీడా పోటీలు జిల్లాలోని 17 మండలాల్లో ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహించినట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ధనుంజనేయులు తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ వాలీబాల్ , ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ , కబడ్డీ , ఖోఖో క్రీడా పోటీలు నిర్వహించగా, 2744 మంది పురుషులు మహిళా క్రీడాకారులు పాల్గొన్నట్టు తెలిఆపరు. మండల స్థాయిలో ఎంపిక కాబడిన క్రీడాకారులు ఈనెల 22 నుండి 24 వరకు నిర్వహించే జిల్లాస్థాయి క్రీడా పోటీలకు హాజరు కావాలని కోరారు. జిల్లా స్థాయి కి హాజరగు క్రీడాకారులు వారి కోచ్‌లతో ఈ నెల 22 ఉదయం 8 గంటలకు భువనగిరిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలబాలురలో రిపోర్ట్ చేయవలసిందిగా కోరారు . జిల్లాలోని 17 మండలాలలో కబడ్డీ నుండి 104 జట్లు, కోకో నుండి 40 టీంలు, వాలిబాల్ నుండి 119 జట్లు, అథ్లెటిక్స్ లో 247 క్రీడాకారులు, ఫుట్బాల్ నుండి 11 టీంలు మండల స్థాయిలో పాల్గొన్నట్టు తెలిపారు. వీరిలో ఉత్తమ ప్రతిభ పొందిన ఉత్తమ క్రీడాకారులను జిల్లా స్థాయిలో పాల్గొంటారని , మండల స్థాయిలో నిర్వహించిన 5 క్రీడా అంశాలతో పాటు జిల్లలో మరో 6 క్రీడా అంశాలలో అనగా బ్యాడ్మింటన్ మహిళలు, పురుషులు, బాస్కెట్‌బాట్ మహిళలు, పురుషులు, బాక్సింగ్ పురుషులు , హ్యాండ్ బాల్ మహిళలు, పురుషులు , స్విమ్మింగ్ మహిళలు, పురుషులు , రెజ్లింగ్ పురుషులు పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు.. ఈనెల 22 నుండి 24 వరకు నిర్వహించే జిల్లాస్థాయి క్రీడా పోటిలలో పాల్గొనే క్రీడాకారులు వారి క్రీడా అంశాల కోచ్ లతో ఉదయం 8 గం లకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలుర భువనగిరిలో రిపోర్ట్ చేయాలని తెలిపారు.

సీఎం కప్ విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం



నవ తెలంగాణ-తుర్కపల్లి

మండలం రాంపూర్ గ్రామంలో గల మోడల్ స్కూల్ లో సీఎం కప్ మండల స్థాయి క్రీడల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బుధవారం ఎంపీపీ భూక్యాసుశీల రవీందర్ నాయక్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ పోటీలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 22వ తేదీన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ ,తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో మానే ఉమాదేవి, సర్పంచ్ రమావత్ మంజుల మహేందర్ నాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ప్రతిభా రాజేష్, ఏపీఎం యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం:బొమ్మలరామారం మండలంలోని చీకటిమామిడి బీసీ గురుకుల పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ టోర్నీలో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. యువత ఎలాంటి ఆటలైన ఉపయోగించుకోవాలని. జిల్లాస్థాయి ఆటలలో గెలుపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరిత,ఎంపీఓ శ్రీ మాలిని,ఆర్ ఐ వెంకట్ రెడ్డి,ఏ ఎస్ఐ



చంద్రమ్మ,హెచ్ ఎం నాగార్జున,పర్వతాపూర్ సర్పంచ్ లక్ష్మీనర్సయ్య, ఉప సర్పంచులు చందర్ నాయక్,బిక్కు నాయక్,వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కర్,చంద్రమౌళి,నర్సింహ,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ :సీఎం కప్ మండల స్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బుధశారం సాయంత్రం ఎంపీడీవో కార్యాలయంలో బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ , జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్యతో కలిసిప్రదానం చేశారు. మండల సాయి క్రీడలలో మొదటి బహుమతి వాలీబాల్ అనంతారం గ్రామ జట్టుకు లభించింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు , ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క కవితా రాఘవేందర్ రెడ్డి, అనంతారం గ్రామ సర్పంచ్ చిందం మల్లికార్జున్, ఎంపీటీసీ సామల వెంకటేష్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్:యాదగిరిగుట్ట మండలం వంగపల్లి లో బుధవారం మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులు అందరికీ బహుమతి ప్రధానం, మెరిట్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూర అనురాధ, ఎంపిడిఓ ప్రభాకర్ రెడ్డి, వంగపల్లి సర్పంచ్ కానుగు కవిత బాలరాజు గౌడ్ , ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవ తెలంగాణ -రాజాపేట

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 281 వ రోజుకు చేరింది ఈ దీక్షకి లెల్లపాటి చిన్ననర్సింహారెడ్డి ,పాండవుల బసవయ్య, జిల్ల బాలనర్స్ ,గంధమల్లవెంకటేశం, చల్లురిచిన్నపోచయ్య, కలకుట్లకొమురయ్య, కొండంనర్సింహులు, వడ్లకొండమధు నేర్లభద్రయ్య , కొమ్మగానిశాంతయ్య, ఎలిగేటిమధు, కటకంనగేష్, గోళికిరన్ ,ఎలగందులశ్రీనివస్ ,బిర్రువెంకటేశం, కటకంప్రశాంత్, కటకంగణేష్ మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

పాల్ సెట్ పరీక్ష హాజరైన విద్యార్థులు

నవతెలంగాణ- ఆలేరు టౌన్

రాష్ట్ర విద్యాశాఖ 10వ తరగతి తీర్ణత సాధించిన విద్యార్థులకు పాలీసెట్ పరీక్షలు నిర్వహించగా ఆలేరు పట్టణంనుండి వివిధ సెంటర్లకు దాదాపు 200 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు తరలి వెళ్లారు . నియోజకవర్గం లోని యాదగిరిగుట్ట, జనగామ జిల్లా కేంద్రంలోని క్రీస్తు జ్యోతి ఇనిస్ట్యూట్లో, హైదరాబాదు ,వరంగల్, హనుమకొండ పట్టణాలలో వద్ద పరీక్షలు బుధవారం జరగగా విద్యార్థులు పరీక్షలు రాసేందుకు తరలి వెళ్లారు. ఇటీవల మే ఆరవ తేదీన టీఎస్ ఆర్ జె సి పరీక్షలు సైతం విద్యార్థులు హాజరై రాశారు.



నకిలీవిత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

నాగారం :నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ముత్తయ్య అన్నారు.బుధవారం నాగారం మండలకేంద్రంలో ఉన్న సాయినాథ్ ఫర్టిలైజర్ షాప్‌లో విత్తనాలను పరిశీలించి మాట్లాడారు.రైతులకు సకాలంలో విత్తనాలు అందుబాటులో ఉండాలని సూచించారు.అధికధరలకు విత్తనాలను రైతులకు అమ్మినట్టు తెలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని షాపు యాజమాన్యానికి పేర్కొన్నారు.ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

భాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు జిల్లా పొందుగుల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. గురుజాలలోని ఏరియా ఆసుపత్రిలో మృతదేహాలను డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్తో కలిసి సందర్శించి కుటుంబ సభ్యుల పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున ఆరుగురికి 60 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అర్బన్ ఏరియాల్లో బస్తి దవాఖాన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

బస్తి దవాఖనల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకుందని అందులో భాగంగానే ప్రతి అర్బన్ ఏరియాలలో బస్తి దవఖాన ఏర్పాటు చేస్తున్నామని డీఎంహెచ్ఓ కొండలరావు అన్నారు. బుధవారం నాగార్జునసాగర్లోని బస్తి దవాఖాన పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. సీరియస్ కేసులను మాత్రమే పెద్ద దవాఖానకు మిగతా రోగాలకు బస్తి దవాఖానలోనే వైద్యం అందించనున్నట్లు తెలిపారు. మొదటి విడత జిల్లాలో 3 బస్తి దవాఖానాలు నల్లగొండలో 2, మిర్యాలగూడలో 1 విడుదలయ్యాయని అవి దిగ్విజయంగా నడుస్తున్నాయని ప్రజలనుండి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ కమిస్నర్ రవీందర్ రెడ్డి,వైద్య సిబ్బంది తదితరులున్నారు.

విజేతలకు బహుమతులు ప్రధానం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిసాయి. అథ్లెటిక్స్, కబడ్డీ,కోకో, వాలీబాల్ క్రీడలలో గెలుపొందిన విజేతలకు వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం, ఎంపీడీవో జే. వెంకటేశ్వర్లరావు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈనెల 22వ తారీకు నుండి నల్లగొండలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఆయా క్రీడల్లో గెలుపొందిన విజేతలను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తాసిల్దార్ తారకరామన్, ప్రధానోపాధ్యాయులు బిక్షమయ్య, పంచాయతీ కార్యదర్శి యాసుఫ్, పీఈటి జంగయ్య, నరసింహ,రామ్ నరేష్ ,కోమల్ కుమార్,మారయ్య, వాసుదేవరావు పాల్గొన్నారు.

మునుగోడు : గత మూడు రోజులుగా మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , జడ్పిటిసి నారబోయిన స్వరూపారాణి రవి ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.



సంత వేలం సొమ్ముపై విచారణ

నవతెలంగాణ-కట్టంగూర్

కట్టంగూరు గ్రామపంచాయతీ 2022-23 సంవత్సరానికి సంబంధించిన సొంత వేలం సొమ్ము పంచాయతీ ఖాతాలో జమ అయిన విషయంపై రికార్డులను పరిశీలించినట్టు డిఎల్పిఓ కే.లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. 2022-23సంత వేలం 23 లక్షలకు కట్టంగూరుకు చెందిన నిమ్మనగోటి కిష్టయ్య వేలం పాడి దక్కించుకున్నాడని, కానీ 10 లక్షలు మాత్రమే చెల్లించాడని మిగిలిన 13 లక్షలు చెల్లించలేదని తెలిపారు. ఇదే విషయమై పూర్తి నివేదికను డిపిఓకు అందజేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ చెనగోని సతీష్ వార్డు సభ్యులు ఉన్నారు. కాగా సంత వేలం సంబంధించి రికార్డులలో కేవలం ఐదు లక్షలు మాత్రమే చెల్లించినట్టు ఉందని మిగిలిన 18 లక్షలు చెల్లించే విధంగా కాంట్రాక్టర్ నిమ్మనగోటి కిష్టయ్య పై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ చెనగోని సతీష్,వార్డు సభ్యులు కాపుగంటి గోపి, నిమ్మల యాదయ్య పొడిచేటి శ్రీకాంత్ డిఎల్ పిఓకు వినతిపత్రం అందజేశారు.

సబ్సిడీపై జీలుగా విత్తనాలు

నవతెలంగాణ-నకిరేకల్

రైతులకు సబ్సిడీపై జీలుగా 30 కేజీల విత్తనాల సంచులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ తెలిపారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విత్తనాలు కావలసిన రైతులు భూమి పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ సెల్ ఫోన్ నెంబర్ తీసుకొని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. 30 కేజీల జీలుగా విత్తనాల బ్యాగు రూ. 843 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

సంపూర్ణ అంధత్వ నిర్మూళనే ప్రభుత్వం లక్ష్యం

నవతెలంగాణ-దేవరకొండ

సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వం లక్ష్యం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను నాయక్,స్థానిక సర్పంచ్ వాడిత్య దిప్ల నాయల్,ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్, బొడ్డుపల్లి కృష్ణ,పులిజాల ముత్యాలు,కొర్ర గణేష్,వెంకటయ్య,ఎంపీడీఓ శర్మ,తదితరులు పాల్గొన్నారు.





బొడ్రాయి వేడుకల్లో

పాల్గొన్న శాసన మండలి చైర్మెన్ గుత్తా

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో బుధవారం నిర్వహించినటువంటి గ్రామ ఆరాధ దేవత అయిన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ నాయక్లు ముఖ్య అతిథులు హాజరై వేడుకల్లో పాల్గొని బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణంలో గ్రామ ఆరాధ దేవత అయినటువంటి బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్రెడ్డి, కడారి అంజయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మారం రవీందర్రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలో ఐకెపి వీఓఏ లు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 31 వ రోజుకు చేరుకుంది. సమ్మె కు వీఓఏ ల సంఘం జిల్లా అధ్యక్షుడు శరత్ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఓల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంట మంజుల, పానుగంటి పద్మ సబినేని కవిత, ఐతగోని సరిత, కడారి యాదమ్మ లెంకలపల్లి పాపాచారి,యాస మానస, సుమలత, ఐతగోని విజయ, మేడిపల్లి భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మునుగోడు

ఆకస్మికంగా గుండెపోటుకు గురై చనిపోయే వ్యక్తులను కాపాడేందుకు సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించుకునే అవకాశం ఉందని డాక్టర్ హజార్ అహ్మద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ , రెవెన్యూ , పోలీస్ , శిశు సంక్షేమ శాఖ అధికారులకు సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, జెడ్పిటిసి నారబోయిన స్వరూపారాణి రవి ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సిపిఆర్ పై అవగాహన ఉండడం వలన ప్రాణాలు కోల్పోయే వారికి ప్రాణం పోసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్, తాసిల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీఓ సుమలత, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సిరెడ్డి జన్మదిన వేడుక

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ల నందు బుధవారం రోజు నల్లగొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి జన్మదిన సందర్భంగా ఐకెపి కేంద్రంలో పనిచేస్తున్న హమాలి కూలీలకు, రైతులకు పండ్ల పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పుట్టల గురువయ్య, ఎన్ ఎస్ యు ఐ లీడర్ బొంగర్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంటు సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న కారణంగా ఈనెల 18న ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్ కో ఏ ఈ పి. సాయి గణేష్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



ఎంపీ కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నార్కట్పల్లి

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వరం ఆలయంలో బుధవారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తిప్పర్తి మండల కేంద్రం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంను బుధవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం తూకం వేసిన వెంటనే ట్యాగ్ చేసిన మిల్లుకు పంపించాలని ఆదేశించారు. రామ లక్ష్మణ్ మిల్ వారికి అదనంగా మార్కెట్ యార్డ్ లో కేటాయించిన గోదాం లో ధాన్యం బస్తాల అన్ లోడింగ్ పరిశీలించారు. గోదాం లో సెంటర్ నుండి ధాన్యం అన్ లోడింగ్ చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీనివాస్,తహశీల్దార్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ముగిసిన సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలోని సెవెంత్ డే స్కూల్ నందు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు నేటితో ముగిసాయి. ఈ క్రీడల్లో భాగంగా కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, షార్ట్ పుట్ క్రీడలలో గెలుపొందిన వారికి ఎంపీడీవో దండ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బహుమతులు ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు చేతుల మీదుగా బహుకరించారు.గెలుపొందిన వారి వివరాలు కబడ్డీ పోటీలో చెరువుపల్లి గ్రామం టీం, వాలీబాల్ క్రీడలో తోపు చర్ల గ్రామ టీం, 100 మీటర్ రన్నింగ్ విభాగంలో గెలుపొందిన పి.రాకేష్ ఇందుగుల గ్రామం, షాట్ పుట్ విభాగంలో గెలుపొందిన కె.రవివర్మ మాడుగులపల్లి గ్రామం వీరికి బహుమతులు బహూకరించి గెలుపొందిన వారు ముందు ముందు ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ పోగల శ్రీవిద్య రాజు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవికుమార్, ఎంపీపీ భాక్య సలహాదారుడు పోగలరాజు, జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ -చింతపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్ అన్నారు. బుధవారం ఆయన చింతపల్లి మండలంలోని పలు వివాహ కార్యక్రమాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణ గౌడ్, చంటి, కురుమేటి పెద్దిరాజు, గౌడ సంఘం జిల్లా నాయకులు బుర్రి యాదయ్య గౌడ్, కుంభం చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ నియోజకవర్గ సమావేశం తూము బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, అకాల వర్షాలతో వడగండ్ల వల్ల రైతులు తడిసి దాన్యం చాలా ఇబ్బందులకు గురవుతున్న సందర్భంగా రంగు మారిన, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదేవిధంగా కల్లాలలో పోసిన వడ్లు కొన్ని సెంటర్లలో ఎత్తకుండా మిల్లర్లు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, కావున రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి అదే విధంగా ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని అన్నారు. జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు వస్తున్నందున వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. వడగండ్లు పడి నష్టపోయిన రైతులకు ఎగరానికి రూ. 30 వేలు ఇవ్వాలని , పంట బీమాను అమలు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అధిక ధరలు అరికట్టాలని నాణ్యమైన విత్తనాలు అందజేయాలని చేయాలని అన్నారు. లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేయాల్సివస్తాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాబోవు ఎన్నికలకు పార్టీ యంత్రాంగం సన్నద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమవత్ అంజయ్య నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లే నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మైనుద్దీన్, పార్లపల్లి కేశవరెడ్డి , ఎస్ కనకాచారి ,నూనె రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.



వీఓఏల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కేతపల్లి

వీఓఏల సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలో వీఓఏలు చేపడుతున్న నిరసన దీక్ష బుధవారంతో 31వ రోజు చేరుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం తరుపున దీక్షాస్థలికి వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందించే టార్గెట్లను కిందిస్థాయినుంచే విజయవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. వీఓఏల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేదంటే పెద్ద ఎత్తున్న ఉద్యమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటంగి వెంకటనర్సయ్య, జటంగి నాగయ్య, మట్టే ఆనంద్, గుట్టేటి సైదులు, యూత్ నాయకుడ వీఓఏలు కాడంగి వీరభద్రయ్య, కప్పల సుమీల, ఏడాకుల సంధ్య, విజయశాంతి, బయ్య రాణి, రామసుశీల, వరలక్ష్మీ, సత్యనారాయణ, పార్వతమ్మ, మరియ రోజా, పాల్గొన్నారు.

నాంపల్లి : ఇందిరా క్రాంతి పథకంలో క్షేత్రస్థాయిలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న గ్రామ సంఘం సహాయకుల న్యాయమైన సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలని వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతావత్ శరత్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు వివోఏ లు చేస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. వివోఏ లు 31 రోజుల నుండి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వము పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వివోఏ లను చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లను తీర్చాలని, లేని పక్షాన భవిష్యత్ కార్యాచరణ తీసుకొని ముందు ముందు సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గురువారం ఆర్డీవో కార్యాలయం ముందు, 22వ తేదీన కలెక్టరేట్ ముట్టడి చేస్తామని అన్నారు. అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే 29వ తేదీన సెర్ప్ ఆఫీస్ ముట్టడి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏ ల మండల అధ్యక్షురాలు ఎస్ కే.సైదా బేగం, కార్యదర్శి ఎస్ కె.ఫర్హానా, నాంపల్లి రోజా రాణి, వసుమతి, భవాని, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై జీలుగు విత్తనాలు

నవతెలంగాణ-కట్టంగూర్

వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీ పైన జిలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి సంకోజు శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కేజీల బస్తా 842.70 ధర అని కట్టంగూరు, ఈదులూరు గ్రామాలలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.విత్తనాలు కావలసిన వ్యవసాయ భూమి పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తో రైతుకు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేయవచ్చునని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

వెయిటింగ్ చార్జీలు ఇస్తేనే.. ధాన్యం లిఫ్టింగ్..

- బస్తాకు రెండు రూపాయలు.. లారీ యాజమాన్యాలు నిలువు దోపిడి
- రైతుల దగ్గర డబ్బులు తీసుకోవడం చట్ట విరుద్ధం
- తహసీల్దార్ పులి సైదులుగౌడ్



నవ తెలంగాణ-నార్కట్‌పల్లి


ఆరుగాలం కష్టించి రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి అష్ట కష్టాలు పడాల్సిన దాపురించింది. లారీల కొరత , అధిగమించి ధాన్యం దిగుమతి చేసేందుకు వరి ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులు కష్టాలు పడుతున్న తరుణంలో రైస్ మిల్లులకు పరిమితికి మించి ధాన్యాన్ని దిగుమతి చేస్తూ ఉండడంతో మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో జాప్యం జరుగుతుందని లారీ యాజమాన్యాలు రైతులు బస్తాకు రెండు రూపాయలు చెల్లించాల్సిందే. లారీ క్లీనింగ్ కోసం 200 రూపాయలు ఇస్తేనే ధాన్యాన్ని లిఫ్టింగ్ చేస్తామని లారీ యాజమాన్యాలు కిరికిరి చేస్తూ రైతులను లారీకి 1500 నుంచి 1800 రూపాయలు నిలువు దోపిడి చేస్తున్నారు.

బస్తాకు రెండు రూపాయలు.. లారీ యాజమాన్యాలు నిలువు దోపిడి

మండల పరిధిలోని మంద్ర గ్రామంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో బస్తాకు రెండు రూపాయలు చెల్లిస్తేనే ధాన్యాన్ని లిఫ్టింగ్ చేస్తామని లేకుంటే ఒక గింజను కూడా లారీల్లో తీసుకెళ్లమని లారీ యజమాన్యాలు మొండికి వేస్తున్న సంఘటన వెలుగు చూసింది. మంద్ర గ్రామంలో మొత్తం 131 మంది రైతులు ధాన్యాన్ని తరలించారు. ఇప్పటివరకు 79 మంది రైతులు ధాన్యాన్ని అమ్ముకున్నారు. ఇంకా 50 మంది రైతులు ధాన్యాము సుమారు 40శాతం వరికుప్పలు కొనుగోలు కేంద్రంలోనే రాశులుగా మిగిలి ఉన్నాయి.

రైతుల దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నారు

రైతు తరాల శ్రీనివాస్



మంద్ర గ్రామంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోమూడు రోజులుగా రైతుల నుంచి బస్తాకు రెండు రూపాయలు చొప్పున వసూలు చేస్తూ లారీ క్లీనింగ్ కోసం మరో 200 రూపాయలు వసూలు చేస్తు నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

రైతుల దగ్గర డబ్బులు తీసుకోవడం చట్ట విరుద్ధం

తహసీల్దార్ పులి సైదులుగౌడ్



రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లు లకు దిగుమతి చేసేందుకు లారీ యాజమాన్యాలతో ఒప్పందం చేసుకొని ధాన్యాన్ని లారీలు కొనుగోలు కేంద్రం నుంచి తరలించాల్సి ఉంటుంది. రైతుల నుంచి వెయిటింగ్ చార్జీలు, లారీ క్లీనింగ్ కోసం డబ్బులు వసూలు చేయడం చట్ట విరుద్ధం రైతులు ఎవరు కూడా లారీ యాజమాన్యాలకు డబ్బులు ఇవ్వకూడదు. లారీ యాజమాన్యాలు డబ్బులు డిమాండ్ చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.



గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన ఉండాలి


- డాక్టర్ సాగర్, డాక్టర్ విశాల్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రస్తుత సమాజంలో రోజువారి జీవితంలో ఉ రుకులు పరుగులు లతోఆహారపు అలవాట్లతో వస్తున్న గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని కామినేని ఎల్బీనగర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాగర్, డాక్టర్ విశాల్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కామినేని విద్యా వైద్య కళాశాలలో నిర్వహించిన ఉచిత గుండె పరీక్ష శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నేడు వయసుతో సంబంధం లేకుండా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆహార అలవాట్లను మార్చుకోవడంతోపాటు వ్యాయామం చేయాలని సూచించారు. శిబిరంలో మొత్తం 237 మంది వైద్య పరీక్షలు నిర్వహించగా 200 మంది కి ఈసీజీ 200 మందికి ఆర్బిఎస్, 125 మందికి 2డికో వైద్య పరీక్షలు నిర్వహించి 27 మందికి కామినేని ఎల్బీనగర్ కు రేఫర్ చేశారు. కార్యక్రమంలో కామినేని వైద్య విద్య సంస్థల మార్కెటింగ్ జనరల్ మేనేజర్ కే సత్యనారాయణ, స్థానిక మార్కెటింగ్ అధికారులు కిరణ్, మురళి, కృష్ణ, సర్దార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘాల రాష్ట్ర వైస్ చైర్మెన్‌గా దీటీ మల్లయ్య

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్




తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య రాష్ట్ర వైస్ ఛైర్మెన్‌గా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండలానికి చెందిన గంగ పుత్ర సంఘాల సీనియర్ నాయకుడు దీటి మల్లయ్యను ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నియమించారు. సీఎం నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నల్లగొండ ఉమ్మడి జిల్లాకు చెందిన మత్స్యకారులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

చెరువుగట్టు దేవస్థానం ఉద్యోగి ఆత్మహత్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



వ్యక్తిగత కారణాలతో కుటుంబ కలహాలతో ఇబ్బందులు పడుతూ మనస్థాపానికి గురై మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పనిచేసే ఉద్యోగి రేగట్ట చంద్రారెడ్డి (45) మంగళవారం రాత్రి ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారులో గల రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. రైల్వే సిబ్బంది రజిత, ,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. . మంగళవారం రాత్రి భార్య శకుంతలతో గొడవపడి క్షణిక ఆ వేశంలో రైలు పట్టాల పైకి వచ్చి ఆత్మహత్య చేసుకున్నరని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



మంత్రి తలసానిని కలిసిన అనిల్‌కుమార్

నవతెలంగాణ-పెద్దవూర

పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను బుధవారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అనిల్ కుమార్ తన ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకొని అభినందించారు. అనిల్ కుమార్‌కి బీఆర్ఎస్‌లో భవిష్యత్తు ఉంటుందని సంఘంలో మంచి గౌరవం లభిస్తుందన్నారు.